# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,126 | పేజీలు -12 | బుధవారం - 04 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094


# సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

- ★బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది
- ★తెలంగాణకు రూ.10,000 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను కేంద్రం అందించింది
- ★ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బడ్జెట్ సమావేశాల కంటే ముందే పూర్తిస్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి
- ★గత 12 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.12 లక్షల కోట్ల నిధులు కేటాయించింది




ఢిల్లీ: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బడ్జెట్ సమావేశాల కంటే ముందే పూర్తిస్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.12 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని వెల్లడించిన కిషన్‌రెడ్డి.. రాష్ట్రంలో జీతాలు, రైతు భరోసా, సంక్షేమ పథకాల అమలు.. ఇలా ఏ పని చేయాలన్నా మిగతా..2లో



2లో

## రాజ్యసభ అభ్యర్థులపై ఉత్కంఠ..

### బుధవారం ఢిల్లీకి సీఎం రేవంత్

- తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులపై నేడు స్పష్టత
- ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్, మహేష్ గౌడ్
- ఢిల్లీ రావాలని సీఎంకు రాహుల్ గాంధీ సూచన
- ఒక స్థానంలో సింఘ్వీ పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం

## కేంద్రం మౌనం తటస్థత కాదు.. బాధ్యతారాహిత్యం

- ఇరాన్ అధినేత హత్యపై కేంద్రం మౌనాన్ని తప్పుపట్టిన సోనియా గాంధీ
- ఇది నైతిక బాధ్యతల నుంచి పారిపోవడమేనని విమర్శ
- మోదీ ఇజ్రాయెల్ పర్యటన తర్వాత దాడి జరగడంపై అనుమానం
- భారత విదేశాంగ విధానం ఒక వ్యక్తి చుట్టూ తిరుగుతోందని ఆరోపణ
- ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామని వెల్లడి



ఢిల్లీ: ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా విమర్శించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ మౌనంగా ఉండటం తటస్థత అనిపించుకోదని, అది నైతిక బాధ్యత నుంచి మిగతా..2లో

## 3 కోట్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచ రికార్డు

### యూట్యూబ్‌లోనూ ప్రధాని మోదీ హవా..





ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌లో ఆయన చానెల్ 3 కోట్ల (30 మిలియన్ల) సబ్‌స్క్రైబర్ల మైలురాయిని

## రియాద్‌లోని అమెరికా ఎంబసీపై

# డ్రోన్ల దాడి.. దద్దరిల్లిన సౌదీ

- సౌదీ రాజధాని రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై దాడి
- రెండు డ్రోన్లతో దాడి జరిగినట్లు ధ్రువీకరించిన సౌదీ ప్రభుత్వం
- దాడిలో స్వల్ప అగ్నిప్రమాదం, భవనానికి పాక్షిక నష్టం
- సౌదీలోని తమ పౌరులకు అమెరికా 'షెల్టర్ ఇన్ ప్లేస్' హెచ్చరిక జారీ



ఢిల్లీ: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంపై రెండు డ్రోన్లతో దాడి జరిగింది. ఈ దాడిని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. సౌదీ రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం రెండు డ్రోన్లు మిగతా..2లో

## హిందూ శరణార్థులెవరూ పౌరసత్వాన్ని కోల్పోరు

- రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తాం




- బీజేపీ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది
- ఒక్క హిందూ శరణార్థి కూడా పౌరసత్వాన్ని కోల్పోకుండా చేస్తాం'

## భారత్ లో పెట్రోల్, డీజిల్ ఆంక్షలు తప్పవా..?

- హోర్ముజ్ జలసంధి మూసివేత.. నిలిచిన చమురు నౌకలు
- ఎల్పీజీ సరఫరాపై తీవ్ర ప్రభావం.. రేషనింగ్ దిశగా ప్రభుత్వం యోచన
- రష్యా ముడిచమురుపైనే భారత్ ఆశలు.. ఎగుమతులపై ఆంక్షలు!




ఢిల్లీ: పశ్చిమాసియాను కమ్ముకున్న యుద్ధ మేఘాలు సామాన్య భారతీయుడి జేబుపై, వంటింటిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు దాదాపుగా స్తంభించిపోవడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా రోజుకు 19.8 మిలియన్ బారెళ్ల చమురు ఈ మార్గం ద్వారా రవాణా కావాల్సి ఉండగా ఈ నెల 1 నాటికి అది ఏకంగా మిగతా..2లో

## లిక్కర్ కేసులో ఊరట..

### కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనానికి కవిత



- 5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి
- 6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లింపు
- తిరుమల పర్యటన తర్వాత రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేసే అవకాశం
- రెండు నెలల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానని ఇప్పటికే ప్రకటన

2లో

## ఇరాన్... ఓ వైపు యుద్ధం, మరోవైపు భూకంపం

### దక్షిణ ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో భూకంపం




రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రతతో కంపించిన భూమి

గెరాష్‌కు 55 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం

# అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు




### సీఎం చంద్రబాబును కలిసిన పవన్

సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. 'హనుమాన్' కార్యక్రమం ముగియగానే నేరుగా సీఎం ఇంటికి ఆయన వెళ్లారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీశాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ



పరిధిలోని రోడ్ల అభివృద్ధికి నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ జరిగింది. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'హనుమాన్' ప్రాజెక్ట్ వివరాలను సీఎంకు పవన్ వివరించారు

### అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు

మంగళగిరి: రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామని చెప్పారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏపీ ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టును చేపట్టింది. మంగళగిరిలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా పవన్ మాట్లాడారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగని తెలిపారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు.

## కృత్రిమ మేధ వినియోగించి.. పాలనలో సమర్థత పెంచాలి




- ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

2లో



## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్ దంపతులు

2లో

- స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించిన లోకేశ్
- శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక ఆశీస్సులు పొందిన మంత్రి దంపతులు
- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు, స్థానిక నాయకులు

## కేంద్రం మౌనం తటస్థత కాదు..
# బాధ్యతారాహిత్యం

మొదటి పేజి తరువాయి

అది నైతిక బాధ్యత నుంచి తప్పుకోవడమేనని ఆమె ధ్వజమెత్తారు. ఆమె విడుదల చేసిన ఒక ప్రకటనలో సార్వభౌమ దేశాధినేతను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. "ఒకప్పుడు శాంతి, న్యాయం కోసం గొంతు విప్పిన భారత్, ఇప్పుడు తన చిరకాల మిత్రుడైన ఇరాన్ సంక్షోభంలో ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మన దౌత్య విలువలకే విఘాతం" అని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశాలపై దాడులను ఖండించిన ప్రధాని ఇరాన్‌పై జరిగిన దాడిని ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగించుకుని వచ్చిన 48 గంటల్లోనే ఈ దాడి జరగడం కేవలం యాదృచ్ఛికం కాదని సోనియా గాంధీ అనుమానం వ్యక్తం చేశారు. భారత విదేశాంగ విధానం ఒక వ్యక్తి 'వ్యక్తిగత' దౌత్య కేంద్రంగా మారిపోయిందని ఆమె విమర్శించారు. రష్యా, చైనా వంటి బ్రిక్స్ దేశాలు ఈ దాడిని ఖండిస్తుంటే, భారత్ మౌనంగా ఉండటం 'నిశ్శబ్ద ఆమోదం' తెలిపినట్టుగా ఉందని, ఇది గ్లోబల్ సౌత్ దేశాల్లో మన పరపతిని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించాలని 'ఇండియా' కూటమి నిర్ణయించినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలోని లక్షలాది మంది భారతీయుల భద్రతను విస్మరించి, కేవలం అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకే కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఖమేనీ మృతికి సంతాపం కూడా తెలపకపోవడం చారిత్రక మిత్రుడికి ద్రోహం చేయడమేనని సోనియా అభివర్ణించారు.

# 3 కోట్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచ రికార్డు

మొదటి పేజి తరువాయి

3 కోట్ల (30 మిలియన్ల) సబ్‌స్క్రైబర్ల మైలురాయిని దాటింది. దీంతో ప్రపంచంలోని ప్రస్తుత, మాజీ దేశాధినేతల్లో యూట్యూబ్‌లో అత్యధిక సబ్‌స్క్రైబర్లు కలిగిన నేతగా ఆయన తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఈ ఘనతతో డిజిటల్ కమ్యూనికేషన్‌లో మోదీకి ఉన్న పట్టు స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీ భారీ ఆధిక్యంలో ఉన్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు కేవలం 66 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు మాత్రమే ఉన్నారు. ఇది మోదీ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో దాదాపు నాలుగో వంతు మాత్రమే. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే ప్రధాని మోదీకి ఏకంగా ఏడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉండటం గమనార్హం. దేశీయంగా చూస్తే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూట్యూబ్ చానెల్ కన్నా మోదీ చానెల్‌కు సుమారు మూడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల అధికారిక చానెళ్ల కన్నా కూడా మోదీ వ్యక్తిగత చానెల్ సబ్‌స్క్రైబర్లు నాలుగు రెట్లు అధికంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే (ఫిబ్రవరి 26న) ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల (100 మిలియన్ల) ఫాలోవర్ల మార్క్‌ను అధిగమించారు. ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన మోదీ, గత దశాబ్ద కాలంలో ప్రపంచ నేతల్లో అత్యంత చురుకైన, విస్తృతమైన ఫాలోయింగ్ ఉన్న ఖాతాను నిర్మించుకున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో రెండో స్థానంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌కు 43.2 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, మోదీకి ఆయన కన్నా రెట్టింపు ఫాలోవర్లు ఉన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు), టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇతర సోషల్ మీడియా వేదికలైన 'ఎక్స్' (ట్విట్టర్) లో ప్రధాని మోదీకి 10.63 కోట్ల మంది, ఫేస్‌బుక్‌లో 5.4 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా యువతలో ప్రధాని మోదీకి ఉన్న విస్తృతమైన ఆదరణను, బలమైన సంబంధాలను తెలియజేస్తున్నాయి.

## హిందూ శరణార్థులెవరూ
# పౌరసత్వాన్ని కోల్పోరు



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బంపరాఫర్ ప్రకటించారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తామని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో దక్షిణ 24 పరగణాల జిల్లాలోరి మథురాపూర్‌లో బీజేపీ పరివర్తన్ యాత్రను అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఎం మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును వ్యతిరేకించకపోతే.. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ప్రతి హిందూ శరణార్థి ఇప్పటికే పౌరసత్వాన్ని పొందేవాడు. అయినప్పటికీ హిందూ శరణార్థులెవరూ బాధపడాల్సిన అవసరం లేదు. బీజేపీ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఒక్క హిందూ శరణార్థి కూడా పౌరసత్వాన్ని కోల్పోకుండా చేస్తాం' అని హామీ ఇచ్చారు. 'పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ చొరబాటుదారులను లేకుండా చేస్తాం. చొరబాటుదారుల పేర్లను ప్రస్తుతం ఓటర్ల జాబితా నుంచి మాత్రమే తొలగిస్తున్నాం. దీనిపై మమతా దీదీ ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి అధికారంలోకి వచ్చిందంటే చొరబాటుదారులను పూర్తిగా ఇక్కడి నుంచి పంపించేస్తాం ప్రజల కోసం దీదీ చేసిందేమీ లేదు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను మాత్రం ఆమె బుజ్జగిస్తున్నారు. మేమే రామ మందిరాన్ని, కాశి విశ్వనాథ్, మహాకాల్ కారిడార్‌ను కట్టించాం. మమతా బెనర్జీ ప్రజల్ని విస్మరించి వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని సీఎం చేయాలని కంకణం కట్టుకున్నారు. ఇదే వారి పద్ధతి. దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఏడో వేతన సంఘం సిఫారసుల మేరకు జీతాలు అందుకుంటున్నారు. బెంగాల్ ఉద్యోగులు మాత్రమే ఇప్పటికీ ఆరో వేతన సంఘం సిఫారసుల మేరకు జీతాలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తే 45 రోజుల్లో ఏడో వేతన సంఘం సిఫారసులను అమలు చేస్తాం' అని అమిత్ షా పునరుద్ఘాటించారు.

## లిక్కర్ కేసులో ఊరట.. కాలినడకన
# తిరుమల శ్రీవారి దర్శనానికి కవిత

హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

## ఇరాన్... ఓ వైపు యుద్ధం, మరోవైపు భూకంపం

ఢిల్లీ: ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతుండగా, మరోవైపు ఇరాన్‌లో భూకంపం సంభవించింది. దక్షిణ ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ భూకంపం వల్ల ఆస్తి, ప్రాణ నష్టం గురించి వివరాలు తెలియాల్సి ఉంది. గెరాష్‌కు ఉత్తర వాయువ్య దిశలో 55 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్ స్కేలుపై 4.3 తీవ్రత నమోదు కావడంతో ఈ భూకంపాన్ని తేలికపాటి నుంచి మధ్యస్థాయి భూకంపంగా తెలిపారు. భూకంపం వచ్చిన ప్రాంతం ఎక్కువగా గ్రామీణ ప్రాంతం. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగు పెట్టారు. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ కాలేదు.

## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్ దంపతులు

అమరావతి: మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి బ్రహ్మణి పాల్గొన్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు నిర్వహించిన శ్రీవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన శ్రీవారి కల్యాణాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న లోకేశ్, బ్రహ్మణి దంపతులకు దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన స్వామివారి కల్యాణాన్ని వారు భక్తిశ్రద్ధలతో తిలకించారు. కార్యక్రమం ముగిశాక వేద పండితులు మంత్రి దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ పవిత్రమైన కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో మంగళగిరి క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఖమేనీ మృతిపై భారత్ మౌనం.. దౌత్య వ్యూహమా? అనివార్యమా?

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ పరిణామంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, అక్కడి పరిస్థితులు "తీవ్ర ఆందోళనకరం" అని మాత్రమే వ్యాఖ్యానించారు. అయితే, ఖమేనీ మృతికి అధికారికంగా సంతాపం ప్రకటించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇరాన్ అధ్యక్షుడి మృతికి జాతీయ సంతాప దినం ప్రకటించిన భారత్, ఇప్పుడు సుప్రీం లీడర్ విషయంలో మౌనం పాటించడం ఈ చర్చకు మరింత బలాన్నిస్తోంది. భారత్ ఈ వైఖరి తీసుకోవడం వెనుక బలమైన దౌత్య కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌తో ఉన్న బలమైన వ్యూహాత్మక సంబంధాలు, అలాగే యూఏఈ, సౌదీ అరేబియా వంటి గల్ఫ్ మిత్రదేశాలతో స్నేహాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరిగిన దాడులను ప్రధాని మోదీ గతంలోనే తీవ్రంగా ఖండించారు. దీనికి తోడు, కశ్మీర్‌పై గతంలో ఖమేనీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కూడా ఈ కఠిన వైఖరికి ఒక కారణంగా చెబుతున్నారు. భారత ప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కేంద్రం తీరును తప్పుబట్టాయి. ఇది భారత నైతిక నాయకత్వానికి దెబ్బ అని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించగా, ఒక సార్వభౌమ దేశాధినేతను హత్య చేయడాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ప్రస్తుతానికి 'వేచి చూసే' ధోరణిని అవలంబిస్తున్నట్లు కేంద్రం సంకేతాలిస్తోంది. పశ్చిమాసియాలో నివసిస్తున్న సుమారు 90 లక్షల మంది భారతీయుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అందువల్ల ఏ పక్షానికీ మద్దతు ప్రకటించకుండా, కేవలం శాంతియుత చర్చల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని భారత్ సూచిస్తోంది.

## రియాద్‌లోని అమెరికా ఎంబసీపై డ్రోన్ల దాడి.. దద్దరిల్లిన సౌదీ

ఢిల్లీ: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో తీవ్ర కలకలం రేగింది. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంపై రెండు డ్రోన్లతో దాడి జరిగింది. ఈ దాడిని సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. సౌదీ రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం రెండు డ్రోన్లు ఎంబసీ భవనాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడి కారణంగా భవనంలో స్వల్పంగా మంటలు చెలరేగాయని, పాక్షికంగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. దాడి జరిగిన సమయంలో భవనం ఖాళీగా ఉండటంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ప్రాథమిక సమాచారం. దాడికి ముందు డిప్లొమాటిక్ క్వార్టర్ ప్రాంతంలో పెద్ద పేలుడు శబ్దం వినిపించిందని, ఆ తర్వాత దట్టమైన నల్లటి పొగలు కమ్ముకున్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ పరిణామంపై సౌదీలోని అమెరికా మిషన్ వెంటనే స్పందించింది. రియాద్, జెడ్డా, దహ్రాన్ నగరాల్లో నివసిస్తున్న తమ పౌరుల కోసం "షెల్టర్ ఇన్ ప్లేస్" హెచ్చరికను జారీ చేసింది. ప్రజలందరూ వెంటనే సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించింది. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ క్రమంలోనే ఈ దాడి జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ దాడికి తామే బాధ్యులమని ఇప్పటివరకు ఏ సంస్థా అధికారికంగా ప్రకటించలేదు.

## నేపాల్ ఎన్నికల ఎఫెక్ట్..
## భారత్ సరిహద్దు 72 గంటల పాటు మూసివేత

ఢిల్లీ: నేపాల్‌లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా భారత్-నేపాల్ సరిహద్దును 72 గంటల పాటు మూసివేశారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గురువారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ శక్తులు దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత్ లేదా నేపాల్‌లో ఎన్నికలు జరిగినప్పుడు సరిహద్దు పాయింట్లను మూసివేయడం ఇరు దేశాల మధ్య ఒక సంప్రదాయంగా వస్తోంది. ఈసారి కూడా 'ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ ప్లాన్ 2025'లో భాగంగా సరిహద్దును మూసివేయాలని నిర్ణయించినట్టు నేపాల్ సాయుధ పోలీసు దళం (ఏపీఎఫ్) అధికార ప్రతినిధి, డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట తెలిపారు. నిత్యావసర వస్తువుల రవాణా, సరిహద్దు ప్రాంతాల్లో చిక్కుకున్న విదేశీయులకు మాత్రం మినహాయింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నేపాల్ పార్లమెంటులోని 275 స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం 'జెన్ జడ్' ఉద్యమం కారణంగా కూలిపోయింది. అనంతరం ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో సుశీల కార్కీ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో విదేశీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాలపై కూడా నిషేధం విధించారు. అనుమానిత వ్యక్తులు, గ్రూపులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు భారత సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో కలిసి సమన్వయం చేసుకుంటున్నామని డీఐజీ విష్ణు ప్రసాద్ భట్ట వివరించారు. 'జెన్ జడ్' ఉద్యమ సమయంలో లూటీకి గురైన ఆయుధాలు ఇంకా లభ్యం కాకపోవడంతో మరింత అప్రమత్తంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## చేతులెత్తేసిన ట్రంప్ ప్రభుత్వం...
## ఇజ్రాయెల్ లోని అమెరికన్లకు షాక్..!

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, జెరూసలేంలోని అమెరికా రాయబార కార్యాలయం కీలక ఆదేశాలు జారీ చేసింది. అమెరికా ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తదుపరి నోటీసు ఇచ్చే వరకు తమ నివాసాల్లోనే లేదా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించింది. "ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికన్లను ఇజ్రాయెల్ నుంచి ఖాళీ చేయించే స్థితిలో లేదా నేరుగా వారికి సహాయం చేసే స్థితిలో రాయబార కార్యాలయం లేదు" అని జెరూసలేంలోని అమెరికా ఎంబసీ ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసిన భద్రతా హెచ్చరికలో స్పష్టం చేసింది.

తరలింపు ప్రక్రియ ఇలా..

ఇజ్రాయెల్ పర్యాటక మంత్రిత్వ శాఖ నిన్నటి నుండి 'తాబా' సరిహద్దు దాటడానికి షటిల్ సర్వీసులను నడపడం ప్రారంభించిందని ఎంబసీ తెలిపింది. ఈ షటిల్ సర్వీసులో ప్రయాణించాలనుకునే పౌరులు పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క ఎవాక్యూషన్ ఫామ్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించింది. ఈజిప్టుకు వెళ్లే తాబా భూ సరిహద్దు ప్రస్తుతం అందుబాటులో ఉందని, ఇది రోజుకు 24 గంటలు పనిచేస్తుందని పేర్కొంది.

ఎంబసీ కీలక సూచన..

"పర్యాటక మంత్రిత్వ శాఖ నడుపుతున్న ఈ షటిల్ సర్వీసుల విషయంలో అమెరికా రాయబార కార్యాలయం ఎటువంటి సిఫార్సు చేయడం లేదు. ఒకవేళ మీరు ఈ మార్గం ద్వారా వెళ్లాలని నిర్ణయించుకుంటే, మీ భద్రతకు అమెరికా ప్రభుత్వం ఎటువంటి గ్యారెంటీ ఇవ్వదు. ఇజ్రాయెల్ వదిలి వెళ్లాలనుకునే వారికి కేవలం సమాచార సేకరణ కోసం మాత్రమే ఈ వివరాలు అందిస్తున్నాము" అని ఎంబసీ స్పష్టం చేసింది. అలాగే, జోర్డాన్ వెళ్లాలనుకునే వారు ఎయిలాట్ వరకు షటిల్‌లో వెళ్లి, అక్కడి నుండి స్వతంత్రంగా 'యిత్జాక్ రాబిన్' సరిహద్దుకు చేరుకోవచ్చని అమెరికా రాయబార కార్యాలయం వివరించింది.

## మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు చాలా కృషి

అమరావతి: 'మహిళలను అందరూ గౌరవించాలి. ఈ సంస్కృతి మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలి. ప్రస్తుత సమాజంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. స్త్రీల భద్రత, రక్షణపైనే సమాజ భద్రత ఆధారపడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో స్త్రీలపై నేరాలు 4.4 శాతం తగ్గాయి. మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు చాలా కృషి చేస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే.. వాటిని నేర్పుగా పరిష్కరించుకునే సామర్థ్యాలను ఆడపిల్లలకు తల్లిదండ్రులు అలవర్చాలి. అదే వారికి ఇచ్చే పెద్ద ఆస్తి' అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'రాష్ట్రంలో పోక్సో, లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులు జైలు నుంచి బయటకు వచ్చినా వారిపై నిఘా కొనసాగుతుంది. తిరిగి వచ్చిన తర్వాత బాధితులను బెదిరిస్తే సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరుస్తాం' అని అనిత హెచ్చరించారు. మహిళా సాధికారత, భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ పోలీసుకు సంబంధించిన మహిళా, శిశు భద్రతా విభాగం లోగోను, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలో 'డ్రగ్స్‌పై దండయాత్ర' కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించిన మహిళా పోలీసులు కడలి రేవతి, హైమావతి, శైలజ, ఉషారాణిని హోంమంత్రి అనిత సన్మానించారు.

## రాజ్యసభ అభ్యర్థులపై ఉత్కంఠ..
## బుధవారం ఢిల్లీకి సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎవరిని పంపాలనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీ అధిష్ఠానంతో చర్చించి రెండు స్థానాలకు పేర్లను ఖరారు చేయనున్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ప్రతిపాదనలతో ఢిల్లీకి రావాలని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. సోమవారం శంషాబాద్ విమానాశ్రయం లాంజ్‌లో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్, మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య ఈ విషయంపై ప్రాథమికంగా చర్చ జరిగింది. రాష్ట్రం నుంచి రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్‌కు దక్కనుండగా, అందులో ఒక సీటును సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీకే తిరిగి కేటాయించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో రెండో స్థానం ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై బుధవారం జరిగే సమావేశంలో పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కృత్రిమ మేధ వినియోగించి..
# పాలనలో సమర్థత పెంచాలి

అమరావతి: ప్రభుత్వ శాఖల్లో కృత్రిమ మేధ వినియోగించడం ద్వారా పాలనలో సమర్థత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలు.. పనితీరు మెరుగుపరచుకునేందుకు ఉన్నతాధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ రెస్పాన్స్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'డ్రోన్‌లు, సీసీ టీవీ కెమెరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక విధానాన్ని తీసుకురావాలి. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై తమిళనాడులోని శివకాశి వెళ్లి అధ్యయనం చేయాలి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్‌స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లకు అవకాశం ఉండకూడదు. అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా.. అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి. ఒకే సమాచారం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు' అని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కు పెంచినట్లు వారు తెలిపారు.

## భారత్ లో పెట్రోల్, డీజిల్
# ఆంక్షలు తప్పవా..?

ఈ నెల 1 నాటికి అది ఏకంగా 86 శాతం పడిపోయి కేవలం 2.8 మిలియన్ బారెళ్లకు చేరుకుంది. చమురు సరఫరాలో అంతరాయం ఇలాగే కొనసాగితే, దేశీయ అవసరాల దృష్ట్యా భారత్ కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎల్పీజీ రేషనింగ్:

భారత్ తన ఎల్పీజీ అవసరాల్లో 80-85 శాతాన్ని గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుత నిల్వలు కేవలం రెండు వారాలకు మాత్రమే సరిపోతాయని అంచనా. ఈ నేపథ్యంలో గృహ అవసరాలకు సిలిండర్ల సరఫరాపై ప్రభుత్వం 'రేషనింగ్' (పరిమిత సరఫరా) విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై కోత:

భారత్ తను ఉత్పత్తి చేసే పెట్రోల్‌లో మూడో వంతు, డీజిల్‌లో నాలుగో వంతు విదేశాలకు ఎగుమతి చేస్తుంది. దేశీయంగా కొరత రాకుండా ఉండటం కోసం ఈ ఎగుమతులను నిలిపివేసి, ఆ నిల్వలను స్థానిక వినియోగానికే మళ్లించాలని ప్రభుత్వం భావిస్తోంది.

చమురు నిల్వల పరిస్థితి ఏంటి..

కేంద్ర చమురు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. భారత్ వద్ద ప్రస్తుతం ఉన్న వ్యూహాత్మక నిల్వలు, రిఫైనరీలు మరియు ఓడరేవుల్లోని నిల్వలు కలిపి సుమారు 74 రోజుల అవసరాలకు సరిపోతాయని ఆయన తెలిపారు. ముడి చమురు నిల్వలు: 17-18 రోజుల వరకు, శుద్ధి చేసిన ఇంధనాలు: 20-21 రోజుల వరకు, ఎల్ఎన్జీ నిల్వలు: 10-12 రోజుల వరకు సరిపోతాయి.

ప్రత్యామ్నాయ మార్గాల వేట..

గల్ఫ్ నుంచి సరఫరా నిలిచిపోవడంతో భారత్ ఇప్పుడు రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను మరింత పెంచుకోవాలని చూస్తోంది. అలాగే అమెరికా, పశ్చిమ ఆఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి చమురు సేకరణకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం "రోజుల పాటు కాదు, వారాల పాటు" సాగే అవకాశం ఉందని హెచ్చరించడం భారత్‌ను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రజలకు ఇంధన లభ్యతలో ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చమురు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

మొదటి పేజి తరువాయి

ఇలా ఏ పని చేయాలన్నా అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని విమర్శలు గుప్పించారు. సాస్కి పథకం కింద తెలంగాణకు రూ.10,000 కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలను కేంద్రం అందించిందని కిషన్‌రెడ్డి వివరించారు. ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, ఖజానా ఖాళీ అని నెపం నెట్టడంపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని లేఖలో ఆయన స్పష్టీకరించారు. "2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టో ద్వారా 6 ప్రధాన గ్యారంటీలతో పాటుగా 420 హామీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చింది. ఈ హామీలను నమ్మిన తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్‌కి అధికారాన్ని కట్టబెట్టింది. అనంతరం ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మీరు, ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ఖజానాలో లంకెబిందెలకు బదులు ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీల అమలునుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ..రాష్ట్ర ఖజానా గురించి ఇలా మాట్లాడిన మీరే, ఇటీవల ఒక సభలో మాట్లాడుతూ సోనియా గాంధీ-రాహుల్ గాంధీ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. 1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మీరు మాట్లాడిన తీరును చూస్తుంటే, రాష్ట్ర ఖజానా నిల్ - కాంగ్రెస్ నాయకుల జేబులు ఫుల్ అన్న విషయం అర్థమవుతోంది. 2014 లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అనేక రకాలుగా సహాయ, సహకారాలను అందిస్తూ వస్తోంది. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, మరెన్నో మూలధన పెట్టుబడులు మొదలైనవాటి రూపంలో గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 12 లక్షల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ..అందులో రూ.2.5 లక్షల కోట్ల పన్నుల వాటా నిధులు, రూ.1.85 లక్షల కోట్ల విలువైన రహదారుల నిర్మాణం, దాదాపు రూ.36,000 కోట్లకు పైగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే పనులు, దాదాపు రూ.40,000 కోట్ల ఉపాధి హామీ నిధులు, రూ.50,000 కోట్ల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు వివిధ ఆర్థిక సంఘాల సిఫారసుల ద్వారా అందిస్తున్న రూ.40,000 కోట్లకు పైగా నిధులు, రూ.12,000 కోట్లకు పైగా విలువైన విద్యుత్ ప్రాజెక్టులు, రూ.14,000 కోట్లకు పైగా పీఎం కిసాన్ నిధులు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లకు పైగా నిధులు, విద్య & క్రీడలకు రూ.21,000 కోట్లకు పైగా నిధులు, దాదాపు రూ.9,000 కోట్ల ఆరోగ్య సంరక్షణ నిధులు మొదలైనవి ఉన్నాయి. అంతే కాకుండా, కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.2 లక్షల కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించింది. మరో రూ.60,000 కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించి, తెలంగాణ రైతుల నుంచి పత్తిని సేకరించింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను ఇవ్వడమే కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల ద్వారా దాదాపు రూ. 10 లక్షల కోట్ల ఋణాలను కూడా తెలంగాణ రాష్ట్రానికి అందించింది.

వీటికి అదనంగా రాష్ట్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన మూలధన పెట్టుబడి నిధుల కోసం రాష్ట్రాలకు 50 సంవత్సరాల కాలపరిమితితో కూడిన వడ్డీ రహిత ఋణాలను అందించి ఆయా రాష్ట్రాల అభివృద్ధికి అదనపు సహకారాన్ని అందించాలనే ప్రధానమంత్రి మోదీ గారి సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం "స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్(సాస్కి)" పేరిట ఒక నూతన పథకాన్ని 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించిన ఈ సౌలభ్యాన్ని సానుకూలంగా అందిపుచ్చుకున్న రాష్ట్రాలు 2020-21 నుండి నేటి వరకూ మూలధన పెట్టుబడితో కూడిన అనేక ప్రాజెక్టులకు అవసరమైన నిధులను ఈ ఋణాల ద్వారా సమకూర్చుకున్నాయి. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కూడా పెద్ద ఎత్తున లబ్ధి చేకూరింది. సాస్కి పథకం కింద 2020-21 నుంచి 2025-26 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 10,000 కోట్లకు పైగా వడ్డీ రహిత ఋణాలను అందించడం జరిగింది. ఈ ఋణాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూలధన పెట్టుబడితో కూడిన కొన్ని వందల ప్రాజెక్టులు అమలుకు నోచుకున్నాయి. ..మురుగునీటి నాళాలు, రోడ్ల విస్తరణ, రైల్వే లైన్ల విస్తరణ, బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, ఆసుపత్రులు, మెడికల్ & నర్సింగ్ కాలేజీలు, సంక్షేమ, మైనారిటీ పాఠశాలలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, హాస్టళ్ల నిర్మాణం, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ORR & RRRమధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి-మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్ లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులు ఖర్చు చేశారు.

..ముఖ్యంగా వీమీ ఫేజ్ - ×× కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ. 114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ. 315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ORR & RRR మధ్యన రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ. 200 కోట్లు, సిద్దిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ. 300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రాష్ట్రాలలాగే తెలంగాణ రాష్ట్రం కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రహిత ఋణాల మీద ఆధారపడటం చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎలాంటి దుస్థితిలో ఉందో తెలుస్తోంది. ఇవి మాత్రమే కాదు, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తీసుకున్న ఋణాలకు వడ్డీలు చెల్లించడానికి ఋణాలు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ఋణాలు, రైతు భరోసా నిధులకు ఋణాలు, సంక్షేమ పథకాల అమలుకు ఋణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఋణాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేని పరిస్థితి నేడు తెలంగాణలో ఉంది. ..2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోంది. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పెరుగుతున్న రాష్ట్ర తలసరి అప్పు కూడా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తోంది. ..ఇలాంటి పరిస్థితులలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఒక పూర్తిస్థాయి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని తెలంగాణ ప్రజల తరపున మిమ్మల్ని కోరుతున్నాను" అంటూ కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
www.localguidenews.com



## మిర్యాలగూడలో ఘనంగా హోలీ సంబురాలు చేసిన.

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. ఎమ్మెల్సీ శంకర్ నాయక్**




మిర్యాలగూడ మార్చి 3 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గిరిజన సోదరులతో, నియోజకవర్గ ప్రజలతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హోళీ సంబురాలు చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ రంగులు పూసుకొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు..

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్.డీ


డాక్టర్ ఎం.అనుషా పిహెచ్డి

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషను డాక్టరేట్ వరించింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్ లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ-ఎంఎస్, ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంరెడ్డి గొడెల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనూష పరిశోధన, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్ లను లెక్కించడానికి సున్నితమైన ఎల్సీ-ఎంఎస్, ఎంఎస్ పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించినట్టు తెలియజేశారు. ధృవీకరించ బడిన పద్ధతులు అద్భుతమైన ఖచ్చితత్వం, ఖచ్చితత్వంతో పాటు స్థిరత్వాన్ని చూపించా యన్నారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండడంతో పాటు, ఫార్మకోకైనెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను ప్రదర్శించాయని వివరించారు. అనూష సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హాఫీజ్‌పేట్‌లో మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం

**-కొమిరిశెట్టి సాయిబాబాను మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హాఫీజ్‌పేట్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘము కార్యవర్గ సభ్యులు 2026 మార్చి 03 న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయిబాబా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం సభ్యులను శాలువాలతో సత్కరించారు. మున్నూరు కాపు సంఘం మరింత బలోపేతం కావాలని సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు రాజు పటేల్, తాడెం మహేంద్ర పటేల్, అధ్యక్షులు వాసాల రాజు పటేల్, గాజుల మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి బత్తుల రవి పటేల్, కోశాధికారి మంగళారపు చిన్న తిరుపతి పటేల్, ఉపాధ్యక్షులు మంగళారపు రజనీకాంత్ పటేల్, దేవులపల్లి బాలరాజు పటేల్, సుంకరి చందు పటేల్, కార్యదర్శులు కాశెట్టి రమేష్ పటేల్, సుంకరి ఆంజనేయులు పటేల్, జాయింట్ సెక్రటరీ కోలిపల్లి సతీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ,మియాపూర్ మక్తలో విషాదం -ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పరిధిలోని మియాపూర్ మక్తలో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి (20) మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, రెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న పీజీ హాస్టల్‌లో నివాసముంటోంది. ఆమె గత ఒక సంవత్సరం నుంచి ఫస్ట్ హెల్త్ క్లినిక్‌లో విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. సోమవారం సోని విధులకు హాజరుకాక హాస్టల్ గదిలోనే ఉన్నట్లు తెలిసింది. ఆమెతో కలిసి ఉంటున్న స్నేహితులు ఉద్యోగాలకు వెళ్లి రాత్రి సుమారు 10 గంటల సమయంలో తిరిగి వచ్చారు. గది తలుపులు లోపల నుంచి గడియ పెట్టి ఉండగా, ఎంత పిలిచినా స్పందన లేకపోవడంతో అనుమానం కలిగింది. హాస్టల్ యాజ మాన్యంతో కలిసి కిటికీ ద్వారా లోపల చూసినప్పుడు, సోని పైకప్పుకు ఉన్న ఉక్కు కడ్డీకి చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు బద్దలకొట్టి లోపలికి ప్రవేశించి ఆమెను కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం మేరకు, గత కొంతకాలంగా తన స్వగ్రామానికి చెందిన ఓ యువకుడితో ప్రేమ వ్యవహారం కొనసాగుతుండగా, వారి మధ్య తలెత్తిన వివాదాల కారణంగా మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని అను మానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గమనిక: ఎవరైనా మానసిక ఆందోళనకు గురై ఉంటే, కుటుంబ సభ్యులు లేదా స్నేహితులతో మాట్లాడడం అవసరమైతే కౌన్సిలింగ్ సహాయం పొందడం మంచిది. జీవితానికి విలువ ఉంది అని పోలీసులు సూచిస్తున్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు,పలు కాలనీలలో





హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి03(అన్వేషణ న్యూస్):వసంత ఋతువుకు ఆహ్వానం పలుకుతూ రంగురంగుల సప్త శోభితమైన రంగులతో సుఖ సంతోషాలతో ఐక్యమత్యంతో అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లాలని డివిజన్ ప్రజలను హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రసాయనిక రంగులకు దూరంగా ప్రకృతి సిద్ధమైన సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకోవాలని డివిజన్ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా భవాని నగర్ కాలనీ, ఎక్సైజ్ కాలనీ,కనకదుర్గ కాలనీ, వాసులతో హోలీ సంబరాలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## ఈ వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా కోక్లియా ప్రపంచంలో తొలి మరియు ఏకైక స్మార్ట్ ఈయరింగ్ ఇంప్లాంట్ సిస్టమును భారత్ కు తీసుకువచ్చింది

**కొత్త కోక్లియా న్యూక్లియస్ నెక్సా ఏసిస్టం,అంతర్గత మెమరీ మరియు అప్‌గ్రేడ్ చేయగల ఫర్మ్‌వేర్ కలిగిన తొలి మరియు ఏకైక హియరింగ్ ఇంప్లాంట్ సిస్టమ్.**

**భారత్‌లో సుమారు 6.3 కోట్ల మంది గణనీయమైన శ్రవణ లోపంతో బాధపడుతున్నారు,**

**ఇది దేశ జనాభాలో సుమారు 6.3% కు సమానం.**

కుత్బుల్లాపూర్ మార్చి 3 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఇంప్లాంట్ చేయగల హియరింగ్ పరిష్కారాలలో ప్రపంచ నాయకత్వం వహిస్తున్న కోక్లియా ఈ రోజు కోక్లియా న్యూక్లియస్ నెక్సా సిస్టం ను భారత్‌లో ప్రారంభించింది ఇది ప్రపంచంలోని తొలి మరియు ఏకైక స్మార్ట్ కాక్లియర్ ఇంప్లాంట్ సిస్టమ్.ఒక అధ్యయనం ప్రకారం, ప్రతి సంవత్సరం భారత్‌లో ఒక లక్షకు పైగా శిశువులు ఏదో ఒక రకమైన శ్రవణ లోపంతో జన్మిస్తున్నారు; ప్రతి 1,000 మంది నూతన శిశువుల్లో నలుగురు తీవ్ర నుండి అత్యంత తీవ్ర స్థాయి శ్రవణ నష్టం ఎదుర్కొంటున్నారు.దక్షిణ ఆసియా మరియు ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ జనరల్ మేనేజర్ ఋఅఋఋ వందన పిశారోడి ఈ విప్లవాత్మక పరిణామం భారత్‌కు ఏమి సూచిస్తుందో వివరిస్తూ ఇలా అన్నారు న్యూక్లియస్ నెక్సా సిస్టం ప్రారంభం శ్రవణ సంరక్షణలో ఒక కీలక మలుపు. ఇది వినియోగదారుల మారుతున్న అవసరాలు మరియు ఆధునిక జీవన విధానాల వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేయబడింది."నెక్సా సిస్టం మరింత అనుసంధానమైన, ప్రతిస్పందనాత్మక మరియు భవిష్యత్‌కు సిద్ధమైన శ్రవణ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన స్మార్ట్ హియరింగ్ ఇంప్లాంట్ సిస్టమ్‌ల కొత్త వర్గాన్ని పరిచయం చేస్తుంది. న్యూక్లియస్ నెక్సా సిస్టం అందిస్తున్న సాంకేతిక పురోగతులు 20 సంవత్సరాలకు పైగా సాగిన గాఢ పరిశోధన మరియు అభివృద్ధి ఫలితాలు. భారత్ డిజిటల్ ఆవిష్కరణలు మరియు ఏఐ ఆధారిత మార్పులో వేగంగా ముందుకు సాగుతున్న ఈ సమయంలో, అదే ప్రగతిశీల ఆత్మను ప్రతిబింబించే ఈ విప్లవాత్మక సాంకేతికతను భారత్‌కు తీసుకురావడం మాకు గర్వకారణం. ఇది వినియోగదారులు, వైద్యులు మరియు కుటుంబాలకు శ్రవణ సంరక్షణ భవిష్యత్తును మరింత విశ్వాసంతో ఎదుర్కొనేలా చేస్తుంది," అని పిశారోడి తెలిపారు. కొత్త న్యూక్లియస్ నెక్సా సిస్టం అప్‌గ్రేడ్ చేయగల ఇంప్లాంట్ ఫర్మ్‌వేర్ కలిగిన ప్రపంచంలోని తొలి హియరింగ్ ఇంప్లాంట్ పరిష్కారం. ఇది శ్రవణ లోపం ఉన్నవారు భవిష్యత్ సాంకేతికతను పొందే విధానంలో విప్లవాత్మక మార్పు తీసుకొస్తుంది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సంప్రదాయ కాక్లియర్ ఇంప్లాంట్‌లలో భవిష్యత్ ఆవిష్కరణలను పొందాలంటే సౌండ్ ప్రాసెసర్‌ను మాత్రమే అప్‌గ్రేడ్ చేయాలి. కానీ న్యూక్లియస్ నెక్సా సిస్టం వినియోగదారులు తమ స్మార్ట్ ఇంప్లాంట్ ఫర్మ్‌వేర్ అప్‌డేట్‌లు మరియు సౌండ్ ప్రాసెసర్ అప్‌గ్రేడ్‌ల ద్వారా కాలక్రమేణా కొత్త ఫీచర్లు మరియు అభివృద్ధులను అనుభవించవచ్చు. కోక్లియా

**ముఖ్య సాంకేతిక అధికారి జాన్ జాన్సన్ వివరించారు:**

న్యూక్లియస్ నెక్సా సిస్టం మా నమ్మకమైన ఇంప్లాంట్‌ల 40 సంవత్సరాలకు పైగా నిరూపితమైన విశ్వసనీయతను మరియు సాంకేతిక నాయకత్వాన్ని అత్యాధునిక కొత్త చిప్‌సెట్‌తో కలిపింది. ఇందులో అనేక వినూత్న ఫీచర్లు ఉన్నాయి. సిస్టమ్ పనితీరును పర్యవేక్షించే ఆన్‌బోర్డ్ డయాగ్నస్టిక్స్ శ్రవణాన్ని అత్యుత్తమంగా ఉండేలా చూసుకుంటాయి. ఇది వినియోగదారులు మరియు సంరక్షకులపై ఉన్న భారం తగ్గించి, ఇంప్లాంటబుల్ హియరింగ్ టెక్నాలజీలో కొత్త ప్రమాణాన్ని ఏర్పరుస్తుంది.ఈ కొత్త చిప్‌సెట్ ఇంప్లాంట్‌కు శక్తినిస్తూ, స్మార్ట్ ఫీచర్లను సాధ్యం చేస్తుంది మరియు భవిష్యత్‌లో కోక్లియా స్మార్ట్ ఇంప్లాంట్ ఆవిష్కరణలకు పునాది అవుతుంది. న్యూక్లియస్ నెక్సా సిస్టం అంతర్గత మెమరీ కలిగిన తొలి ఇంప్లాంట్ కూడా. దీనివల్ల వినియోగదారుల వ్యక్తిగత శ్రవణ సెట్టింగ్‌లు ( మ్యాప్స్) నేరుగా వారి నెక్సా ఇంప్లాంట్‌లో సురక్షితంగా నిల్వ చేయబడతాయి.ఇది స్వంత ఫర్మ్‌వేర్ కలిగిన తొలి కాక్లియర్ ఇంప్లాంట్. అందువల్ల వినియోగదారుల ఇంప్లాంట్ జీవితకాలం మొత్తం కొత్త ఫీచర్లు మరియు అభివృద్ధులకు అప్‌గ్రేడ్ చేయవచ్చు," అని ఆయన తెలిపారు.శ్రవణాన్ని మరింత సులభతరం చేయడానికి న్యూక్లియస్ నెక్సా సిస్టం రోజంతా మారుతున్న అవసరాలకు అనుగుణంగా సహజంగా స్పందిస్తుంది. ఇది స్వయంచాలకంగా వినికిడి సెట్టింగ్‌లను సర్దుబాటు చేసి మరింత స్పష్టంగా వినేందుకు సహాయపడుతుంది.నెక్స్ ఇంప్లాంట్‌లో కొత్త గోల్డ్ ఇంప్లాంట్ కాయిల్ మరియు డైనమిక్ పవర్ మేనేజ్‌మెంట్‌తో కూడిన కొత్త =ఖీ ా౹ఱ౹అ ఆర్ఎఫ్ లింక్ టెక్నాలజీ ఉన్నాయి. ఇవి సౌండ్ ప్రాసెసర్ మరియు ఇంప్లాంట్ మధ్య శక్తి మరియు డేటా బదిలీని మరింత సమర్థవంతంగా చేసి, ప్రతి వినియోగదారుని బ్యాటరీ జీవితాన్ని స్వయంచాలకంగా గరిష్ట పరిమితికి చేర్చుతాయి.స్మార్ట్‌ఫోన్ ఫర్మ్‌వేర్ అప్‌డేట్ పొందినట్లే, ఇప్పుడు కోక్లియా ఇంప్లాంట్ వినియోగదారులు కూడా నేటి నుండి భవిష్యత్ వరకూ తాజా సాంకేతిక అప్‌డేట్‌లతో అనుసంధానంగా ఉండగలరు," అని జాన్సన్ చెప్పారు. స్మార్ట్ సిమ్ ' అనే కొత్త ఫీచర్ ద్వారా, వినియోగదారు తన సౌండ్ ప్రాసెసర్‌ను కోల్పోయినా లేదా దెబ్బతిన్నా, ఒక "బ్లాంక్" సౌండ్ ప్రాసెసర్‌ను పొందగానే, వ్యక్తిగత సెట్టింగ్‌లు స్వయంచాలకంగా దానిలోకి కాపీ అవుతాయి. తద్వారా కొన్ని సెకన్లలోనే మళ్లీ వినగలుగుతారు.న్యూక్లియస్ నెక్సా సిస్టం పొందిన తొలి వ్యక్తుల్లో ఒకరు ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌కు చెందిన స్టీఫెన్ డైట్ ఆయన జీవితాంతం శ్రవణ లోపంతో జీవిస్తున్నారు.నా అమ్మమ్మ మరియు నాన్న ఇద్దరూ శ్రవణ లోపంతో బాధపడటం నేను చిన్నప్పటి నుంచే చూశాను. 17 ఏళ్ల వయస్సు నుంచే హియరింగ్ ఎయిడ్స్ వాడుతున్నాను. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అవిముందులా ఉపయోగకరంగా లేక, నేను ఇంతకుముందు సులభంగా వినగలిగిన పరిస్థితుల్లో కూడా ఇబ్బంది పడుతున్నాను," అని స్టీఫెన్ చెప్పారు.ఆ తరువాత కాక్లియర్ ఇంప్లాంట్‌ను పరిశీలించాలని నిర్ణయించుకున్నారు. "ఈ కొత్త కాక్లియర్ ఇంప్లాంట్ పొందిన తొలి వ్యక్తుల్లో ఒకరిగా అవకాశం వచ్చినప్పుడు నాకు ఎంతో ఉత్సాహం, కొంత ఆందోళన కలిగాయి. ఈ కొత్త ఇంప్లాంట్ నా జీవితానికే కాదు, ముఖ్యంగా నా కుటుంబ జీవితానికి గొప్ప మార్పు తీసుకొచ్చింది. ఇప్పుడు నేను మరింత విశ్వాసంతో సంభాషించగలుగుతున్నాను. స్పష్టంగా వినగలుగుతున్నందున జీవితం ఎంతో సులభమైంది," అని స్టీఫెన్ తెలిపారు. కోక్లియా ప్రపంచవ్యాప్తంగా 7,50,000కు పైగా హియరింగ్ ఇంప్లాంట్‌లను అందించింది.అందుబాటు: కొత్త కోక్లియా న్యూక్లియస్ ఏ నెక్స్ సిస్టం 01 మార్చి 2026 నుండి భారత్‌లో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు ను సందర్శించండి.

## మహబూబ్‌నగర్‌లో షీ టీమ్స్ కఠిన చర్యలు
## మహిళలు, బాలికలను వేధించిన 14 మంది పోకిరీల అరెస్ట్



మహబూబ్‌నగర్/మిడ్జిల్ , క్రైం, మార్చి (లోకల్ గైడ్ ):జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి సంఘటనలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ బృందాలు రద్దీ ప్రాంతాల్లో సివిల్ డ్రస్‌లో నిఘా నిర్వహిస్తున్నాయని ఆమె వెల్లడించారు.ఫిబ్రవరిలో 20 ఫిర్యాదులు 14 మంది రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్‌ఫిబ్రవరి నెలలో జిల్లాలో మొత్తం 20 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. అందులో 4 కేసుల్లో సంబంధిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. మహిళలు, బాలికలను వేధిస్తున్న 14 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అదనంగా 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 6 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.70 హాట్‌స్పాట్‌లలో ప్రత్యేక నిఘాజిల్లాలో గుర్తించిన 70 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో షీ టీమ్స్ బృందాలు పర్యవేక్షణ చేపట్టాయని ఎస్పీ తెలిపారు. విద్యాసంస్థలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర రద్దీ ప్రదేశాల్లో ప్రత్యేక దృష్టి సారించి నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో 12 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించినట్లు వివరించారు.పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలుప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా వినియోగంపై కూడా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.భయపడకుండా ఫిర్యాదు చేయాలిమహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.విద్యార్థినులు తమ విద్యపై దృష్టి సారించి భవిష్యత్తును నిర్మించుకోవాలని, వారి భద్రత కోసం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు. జిల్లాలో మహిళల రక్షణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, వేధింపులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జడ్చర్ల లో మార్చురీ ఘటన బాధ్యత ఎక్కడ? మానవత్వం ఎక్కడ?



మిడ్జిల్ /జడ్చర్ల మార్చి 3(లోకల్ గైడ్ ):జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి మార్చురీలో శవాన్ని కుక్క పీక్కుతిన్న అమానవీయ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు రేకెత్తించింది. మరణించిన వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వాల్సిన చోట ఈ విధమైన నిర్లక్ష్యం చోటుచేసుకోవడం మన ఆరోగ్య వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తోంది. ఇది కేవలం ఒక సంఘటన మాత్రమే కాదు; ప్రభుత్వాసుపత్రుల నిర్వహణలో ఉన్న పర్యవేక్షణ లోపాలకు ఇది స్పష్టమైన ఉదాహరణ.ఈ ఘటనపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తీవ్రంగా స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆయన ఫిర్యాదుతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ స్పందించి, విచారణకు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ ను పంపడం ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న సంకేతం.. ప్రభుత్వాసుపత్రి మార్చురీ వంటి సున్నిత ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు ఎలా అమలు కావాలి? శవాల సంరక్షణకు నిర్దిష్ట విధానాలు ఉన్నాయా? ఉంటే అవి ఎందుకు అమలు కాలేదు? మార్చురీ వద్ద భద్రతా సిబ్బంది, సీసీ కెమెరాలు, తలుపుల భద్రత వంటి కనీస ఏర్పాట్లు లేకపోవడం దురదృష్టకరం. ఇది కేవలం సిబ్బంది నిర్లక్ష్యమేనా, లేక వ్యవస్థాపరమైన వైఫల్యమా అన్నది విచారణ తేల్చాల్సిన అంశం.మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యుల మనోభావాలను ఊహించుకోవడం కూడా కష్టం. తమ కుటుంబ సభ్యుడి మృతదేహం ఇలాంటి దారుణ పరిస్థితిని ఎదుర్కొన్నదని తెలుసుకోవడం వారికి జీవితాంతం మానసిక వేదన కలిగించవచ్చు. అందువల్ల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే కాదు, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా శాశ్వత పరిష్కార చర్యలు అవసరం.ప్రభుత్వాసుపత్రులలో మార్చురీల నిర్వహణకు ప్రత్యేక ప్రోటోకాల్‌లు అమలు చేయాలి. భద్రతా సిబ్బందిని నియమించడం, ప్రహరీ గోడలు బలపరచడం, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బాధ్యత వహించే అధికారులపై స్పష్టమైన జవాబుదారీతనం విధించడం అత్యవసరం. అలాగే, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కేవలం బదిలీలు కాకుండా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి.మానవత్వానికి మాయని మచ్చగా నిలిచిన ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగానికి హెచ్చరిక కావాలి. విచారణ పారదర్శకంగా జరగాలి. నివేదిక ప్రజలకు వెల్లడించాలి. తప్పిదాలు ఎక్కడ జరిగాయో బహిర్గతం చేసి, వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి.మరణించిన వారికి గౌరవం ఇవ్వడం ఒక నాగరిక సమాజపు కనీస బాధ్యత. ఆ బాధ్యతను విస్మరించిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందుకు తీసుకురావడమే ఈ ఘటనకు నిజమైన న్యాయం అవుతుంది.


## 2026 - 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో



భద్రాచలం :లోకల్ గైడ్ : 2026 - 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు) 40--సీట్లు, కచనపల్లి (బాలికలు) 40--సీట్లు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు(బాలురు--10 సీట్లు, బాలికలు--10 సీట్లు) భర్తీ చేయుటకు కొత్త ప్రవేశాలకు మరియు గత సంవత్సరమునకు చెందిన ఖాళీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు (24) మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి హైదరాబాదు నందు (11) మొత్తం (35) సీట్లు నింపుటకు తగు క్రీడలను ఎంపికల కొరకు భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి ప్రవేశములకు ఎంపిక జిల్లా స్థాయి నందు ఈనెల 16 మార్చి నుండి 18 మార్చి వరకు మరియు తుది ఎంపికలు ఐటీడీఏ (ఉమ్మడి జిల్లా) స్థాయిలో 28 మార్చ్ నుండి 30 మార్చ్ వరకు జరుగునని అన్నారు. కావున 05వ తరగతి నందు ప్రవేశం కొరకు 31-8- 2026 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు(పుట్టిన తేదీ 01-09-2015 నుండి 31-08-2017 మధ్యలో జనన తేదీ ఉన్నవారు) మరియు తగు ధ్రువీకరణ పత్రములు(విద్యార్థి ఆధార్ కార్డు, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, కులము, ఆదాయ దృవీకరణ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో-02) కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి దరఖాస్తులు 03-03-26 నుండి 14-03-26 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు సమర్పించి ఎంపిక కొరకు జిల్లా స్థాయిలో ఎంపికల కొరకు ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. అలాగే ఈ నెల 28 నుండి 30 తేదీలలో జరిగే తుది ఎంపికలు బ్యాటరీ టెస్ట్ (9 అంశముల) కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు మరియు భద్రాద్రి జిల్లా విద్యార్థులు వారి నివాస ప్రాంతమునకు దగ్గర ఉన్న ఏదైనా మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని మరియు కచనపల్లిల నందు హాజరు కావాలని, ఇట్టి తొలి ఎంపికల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికులకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

## శ్రీరామ్ నగర్ డివిజన్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

**-తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్ ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగైన హోలీ ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షించారు. హోలీ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన పండుగగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన, కుటుంబ సభ్యులు, బావ-బామ్మర్దులు, వదిన-మరదలు, స్నేహితులు అందరూ కలిసి ప్రేమాను రాగాలతో, ఉత్సాహంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, శాంతి మరింత బలపడేలా హోలీ పండుగ స్ఫూర్తిగా నిలవాలని కొండల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

## ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు: ఎస్ఈ వెల్లడి

ఖమ్మం :లోకల్ గైడ్ :పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోంది. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్ లేని అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు . ఇప్పటివరకు 4 అంగన్వాడి కేంద్రాలకు( కారేపల్లి, నేలకొండపల్లి, పాలేరు) విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు . గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను గుర్తించి, కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు . అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్, ఇతర సదుపాయాలు వేగవంతంగా పనులు కొనసాగుతున్నాయని ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు . చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు.విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించగలుగుతున్నారని ఎస్ఈ తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా మరియు

**శ్రీశ్రీ కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .**

**రాఘవ రాజ్యలక్ష్మి లెక్చరర్ (స్ఫూర్తి కాలేజ్)-బెంగళూరు వారికి బిమహిళా కీర్తిరత్న ఉమెన్స్ ఎక్సెలెన్సీ అవార్డు 2026 జాతీయ ప్రతిభా పురస్కారా అవార్డు ప్రధానం చేశారు.**



కుత్బుల్లాపూర్ మార్చి 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)శ్రీశ్రీ కళావేదిక.అంతర్జాతీయ మహిళా విదినోత్సవం సందర్భంగా సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా.మార్చి 03 మంగళవారం-2026 నాడు విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయం, బెంజ్ సర్కిల్ నందు జరిగిన కార్యక్రమంలో గౌరవనీయులు రాఘవ రాజ్యలక్ష్మి ,లెక్చరర్ (స్ఫూర్తి కాలేజ్)-బెంగళూరు వారికి మహిళా కీర్తిరత్న ఉమెన్స్ ఎక్సెలెన్సీ అవార్డు 2026 జాతీయ ప్రతిభా పురస్కారా అవార్డుని అందజేశారు.సమాజానికి స్ఫూర్తి దీపికలుగా వెలిగే మహిళా మహనీయులను గౌరవించడం స్ఫూర్తిదాయకం. మా భాగ్యంగా భావిస్తూ మహిళాశక్తికి ప్రతీకగా నిలిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సవ్యసాచిగ్రూప్స్ఆఫ్ఇండియామరియు నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజికసేవా కార్యక్రమాలతో ప్రభంజనం సృష్టిస్తున్న శ్రీశ్రీ కళావేదిక వారు అవార్డులను అందజేశారు.మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా రంగాలలో వారు కనబరిచిన ప్రతిభ, నిబద్ధత, సేవలను గుర్తించి అమూల్యమైన కృషికి గౌరవార్ధంగా మహిళా కీర్తిరత్నఉమెన్స్ ఎక్సెలెన్సీ అవార్డు 2026 జాతీయ ప్రతిభా పుష్కరాన్ని అందజేశామని విఈశ్వరి భూషణం జాతీయ అధ్యక్షురాలు శ్రీ శ్రీ కళావేదిక మహిళా అత్యుత్తమ పురస్కారం ప్రతిభ పట్టాభిషేకం చేశామని తెలియజేశారు ఈ సందర్భంగా రాఘవ రాజ్యలక్ష్మి లెక్చరర్ స్ఫూర్తి కాలేజ్, (బెంగళూర్) మాట్లాడుతూ ఈ పురస్కారం నాకు రావటం చాలా సంతోషంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఈరోజు సాహితి కృషికి మెచ్చి అభినందించి మహిళా దినోత్సవ సందర్భంగా సత్కారం చేసి బెంగళూరు ప్రాంతానికి శ్రీ శ్రీ కళావేదికకు కార్యదర్శిగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గౌరవం నాది కాదని మా నాన్నగారి ఆశీస్సులు అని తెలియజేశారు. మా నాన్న గారి పేరు శ్రీమాన్ కోగంటిసీతారామ చార్యులు వారి నాన్నగారు ఎప్పుడు ప్రొఫెసర్ రాఘవన్ అని పిలుస్తూ ఉండేవాళ్ళట ఆశీర్వచనం నేడు నిజమైంది ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి బంధువులు స్నేహితులు అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు




లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంగళవారం రోజునహోలీ పండగను వివిధ కాలనీలో గ్రామాలలో హోలీ పండగను ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం కులమతాలు భేదాలు లేకుండా కలర్లు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు అందరూ కలిసికట్టుగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు

## పారిశుద్ధ కార్మికులతో హోలీ సంబరాలు

**47వ డివిజన్లలో కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్...వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 03(లోకల్ గైడ్ న్యూస్): స్వచ్ఛ నగర నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యం అని సందెల విజయ్ అన్నారు. మంగళవారం రోజున పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ మండలం పరిధిలోని 47వ డివిజన్లో ఘనంగా హోలీ పండుగ వేడుకలు నిర్వహించబడ్డాయిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ పారిశుద్ధ కార్మికులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. రంగుల పండుగను కార్మికులతో కలిసి జరుపుకోవడం ద్వారా వారిపై తనకున్న గౌరవం, అభిమానాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సందెల విజయ్ మాట్లాడుతూ, ప్రతిరోజూ వాడవాడకి, నగరానికి స్వచ్ఛతను అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న పారిశుద్ధ కార్మికులు నిజమైన సేవాదారులు. వారు కష్టపడి చేసే సేవల వల్లనే మన నగరం పరిశుభ్రంగా, అందంగా కనపడుతుంది అన్నారు. అలాంటి మహోన్నత సేవ చేస్తున్న వారితో కలిసి హోలీ పండుగను జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.పండుగ రోజుల్లో కూడా విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే కార్మికులను అభినందిస్తూ, వారి సంక్షేమం కోసం వారి తరుపున తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. నగర అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో పారిశుద్ధ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ హోలీ వేడుకల్లో కార్మికులు,స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో47వ డివిజన్ జవాన్ సాగర్, సుశీల్, సంజీవ,మహేష్, రవి ,సంపత్, రాజయ్య, స్వప్న, శాంత ,రజిత, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బగ్గు మంటున్న భానుడు ఎండలు తీవ్రత

మా రెడ్డి ప్రతినిధి :లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎండలు తీవ్రత ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ప్రతి బస్సు సెంటర్లో బస్ స్టాప్ లో ప్రజలు ఎక్కువగా ఉన్నచోట మంచినీరు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు గుర్తించాలి ప్రజలను భయభ్రాంతులకు గురికా గుంట ఏరియా ఆసుపత్రిలో సంబంధిత మందులు నిల్వ ఉంచాలని ప్రజలు వాపోతున్నారు ఎండలు తీవ్రత ఉండడంతో వడదెబ్బ వచ్చే అవకాశాలు ఉంటాయని ప్రజలు ముందస్తు ఆలోచనలో ఉంటున్నారు

## ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి




(ఖమ్మం: లోకల్ గైడ్) ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో రెవెటెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు.ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం నాడు సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు.సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు.ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

## భక్తి శ్రద్ధలతో కామదహనం



నారాయణపేట మార్చి 3 :లోకల్ గైడ్ : నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మంగళవారం కానదహన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి కామాద హనం వేడుకలు జిల్లా కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా తమలో ఉన్న అతీత కోరికలను దహనం చేయాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆటా పాటలతో కాముని వేడుకలు చిన్నా పెద్ద మహిళలు అందరు ఉత్సవాల్లో పాల్గొన్నారు.పట్టణంలో ఈ ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## 2లక్షల ఎల్ ఓసీ అందజేసిన మార్కెట్ చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట మార్చి 3(లోకల్ గైడ్) నారాయణపేట మండలం శేర్నపల్లి గ్రామానికి చెందిన ధారమోని అనిత కు మంగళవారం 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదా శివారెడ్డి అందజేశారు. ప్రజల సమస్య ల పరిష్కారం కోసం తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ప్రభుత్వం తరపు న అందించే సహాయ పథకాల ద్వారా బాధిత కుటుంబానికి అవసరమైన మద్దతు అంది స్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శేర్నపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

సర్పంచ్ వెంకట్ రెడ్డి



నారాయణపేట మార్చి 3:(లోకల్ గైడ్) వేసవికాలంలోనీటి ఎద్దడి లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగనీరు సరఫరా చేస్తానని అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు నారాయణపేట మండల అప్పిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ కు శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన పేద వారందరికీ మంజూరు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుఅనిల్ కుమార్.శ్రీనివాస్. యువకులు మాణిక్యప్ప.హన్మంత్.విక్రమ్. బొక్క నరసింహ.అశోక్. పారిశుధ్య కార్మికులు.భగవంత్ . కృష్ణయ్య.పోతుల నరసింహ.తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



( ఖమ్మం: లోకల్ గైడ్)కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేతమాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు.వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పట్టిన జడ్చర్ల ఘటన




జడ్చర్ల/మిడ్జిల్ మార్చి 3(లోకల్ గైడ్ ):మహబూబ్‌నగర్ జిల్లాజడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న మృతదేహం ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేకుండా మృతదేహాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడం ప్రజల మనసులను కలిచివేసింది. ఇది కేవలం ఒక ఘటన మాత్రమే కాదుడ ప్రభుత్వ వైఫల్యానికి ప్రతిబింబం.ఈ ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ఘాటుగా స్పందించారు. ఆసుపత్రిలో ఫ్రీజర్లు లేకపోవడం, స్ట్రెచర్లు అందుబాటులో లేకపోవడం, పూర్తైన కొత్త మార్చురీని వినియోగంలోకి తీసుకురాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. పేద ప్రజలు ఆశతో వచ్చే ఆసుపత్రుల్లో సరైన మందులు లేవు, సిబ్బంది లేరు, మౌలిక వసతులు లేవు. ఫలితంగా ప్రజల ప్రాణాలు, గౌరవం రెండూ ప్రమాదంలో పడుతున్నాయి.ఇప్పటికే నిర్మాణం పూర్తైన భవనాలను ఉపయోగించకుండా వదిలేయడం, సమస్యలు తెలిసినా చర్యలు తీసుకోకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యాన్ని చూపిస్తోంది. అధికారులపై నెట్టివేసి చేతులు దులుపుకోవడం పరిష్కారం కాదు."ప్రజా పాలన" అనే నినాదం మాటలకే పరిమితమైందా? అనే ప్రశ్న నేడు ప్రజల ముందు నిలుస్తోంది. మరణించిన వ్యక్తికి జరిగిన అవమానం మొత్తం సమాజానికే జరిగిన అవమానం.వంద పడకల ఆసుపత్రిని పూర్తి స్థాయిలో సిబ్బందితో, సదుపాయాలతో పనిచేసేలా చేయడం ప్రభుత్వం తక్షణ బాధ్యత. సమస్యలు చెప్పిన ప్రజలపై ఎదురుదాడి కాకుండా, పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.జడ్చర్ల ఘటన ఒక హెచ్చరిక. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఆసుపత్రుల వ్యవస్థను బలోపేతం చేయకపోతే, ప్రజల ఆగ్రహం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణాలకు విలువనిచ్చే పాలన రావాలన్నదే నేటి అవసరం.

## మిర్యాలగూడలో హోలీ వసంత ఉత్సవ వేడుకలు.

మిర్యాలగూడ మార్చి 3 (లోకల్ గైడ్ తెలంగాణ)హోలీ వసంత ఉత్సవ వేడుకలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్.ఎస్.పి. క్యాంపు శాంతినగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోమంగళవారం ఏర్పాటు చేసిన రైన్ డ్యాన్స్ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ దంపతులు, క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉప్పల శ్రీనివాస్ సేవితా దంపతులు, గొల్ల గోపు సాయిలు,సైదాచారి, కిషోర్, అమృతం సత్యం,పొదిల్ల శ్రీనివాస్, గుండా నాగరాజు, గుర్రంగోవర్ధన్,చల్లా నాగేందర్, విద్యుత్ ఏఈ రవీందర్ రెడ్డి, మారం శ్రీనివాస్ సుభాషిని విద్యుత్ శాఖ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్.. ఇ. రవి, గోనుగుంట్ల జనార్దన్ దంపతులు, మందడి లక్ష్మమ్మ, చిట్టిప్రోలు సీతారామయ్య, వనపర్తి శ్రీనివాస్, చల్లా నాగేందర్, హరీష్ రావు, చక్క రాజేందర్ 40 వ వార్డు, 41 వ వార్డు కాలనీవాసులు పట్టణంలోని ఇతర ప్రముఖులు హోలీ సంబరాలు జరుపుకొని సరదాగా రెయిన్ డ్యాన్స్ పాల్గొన్నారు.

## అభివృద్ధి ముసుగులో ఆయకట్టుకు ఉరి?

**దొంతికుంట చెరువు అక్రమాలపై**

**కలెక్టర్‌కు ఫిర్యాదు!ముందు హద్దులు తేల్చండి, ఆపై సుందరీకరణ చేయండి అంటున్న రైతులు!**



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అభివృద్ధి అంటే రంగులు వేయడమా? అందమైన పార్కులు కట్టడమా? లేక అన్నం పెట్టే రైతు కడుపు కొట్టడమా? అశ్వారావుపేట నడిబొడ్డున ఉన్న దొంతికుంట చెరువు సాక్షిగా ఇప్పుడు ఒక భారీ కుట్ర జరుగుతోందని రైతాంగం గగ్గోలు పెడుతోంది. సాగునీటి వ్యవస్థను ధ్వంసం చేస్తూ, రియల్ ఎస్టేట్



మాఫియాకు కొమ్ముకాస్తున్న అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ మరియు ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం 5 కోట్ల ప్రజాధనంతో సుందరీకరణ పనులు, మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టింది. వినడానికి ఇది అభివృద్ధిలా ఉన్నా, దీని వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ చెరువును నమ్ముకున్న 80 ఎకరాల ఆయకట్టు రైతుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారిందని, పొలాలకు వెళ్లాల్సిన సాగునీటి కాలువలను కప్పేసి, అక్రమ లేఅవుట్లకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు సమర్పించిన వినతి పత్రంలో పాలకులకు మరియు అధికారులకు కొన్ని సూటి ప్రశ్నలు సంధించారు. హడావిడిగా సుందరీకరణ పనులు చేసేముందు, వెంటనే రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని, ఇరిగేషన్ రికార్డుల ప్రకారం ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) హద్దులను స్పష్టంగా నిర్ణయించి, బఫర్ జోన్ పరిధిని ఖరారు చేయాలని, అక్రమ కట్టడాల కోసం మూసివేసిన సాగునీటి కాలువలను తక్షణమే పునరుద్ధరించి, ఆయకట్టు రైతులకు నీటి గ్యారెంటీ ఇవ్వాలని, రైతుల జీవనోపాధిని దెబ్బతీస్తూ చేసే ఏ అభివృద్ధికీ తాము అంగీకరించబోమని, రైతు ప్రయోజనాలు కాపాడిన తర్వాతే మినీ ట్యాంక్ బండ్ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.ఒకప్పుడు 35 ఎకరాల విస్తీర్ణంతో కళకళలాడిన దొంతికుంట చెరువు, నేడు రికార్డుల్లో 28 ఎకరాలకు, మరికొన్ని చోట్ల 20 ఎకరాలకు కుదించబడటంపై రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చెరువు గర్భంలోనే ప్లాట్లు వెలుస్తున్నాయని, అక్రమ రిజిస్ట్రేషన్లతో అపార్ట్మెంట్లు పుట్టుకొస్తున్నాయని, రాత్రికి రాత్రే సరిహద్దులు మార్చేస్తున్న 'అదృశ్య హస్తాలు' ఎవరివో అందరికీ తెలిసినా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎండాకాలంలో వరి పంట వేసిన రైతులకు కనీస సమాచారం ఇవ్వకుండా, భారీ మోటార్లతో నీటిని తోడేస్తుంటే ఆ రైతు కన్నీరు తుడిచే నాధుడు ఎవరని, దేశానికి వెన్నెముక అని చెప్పే రైతును వెన్నుపోటు పొడవకండని రైతులు వేడుకుంటున్నారు. దొంతికుంట చెరువు రక్షణ కేవలం రైతుల సమస్య మాత్రమే కాదని, ఇది అశ్వారావుపేట పర్యావరణ మనుగడ ప్రశ్న అని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోతే, ఈ సుందరీకరణ కేవలం కాగితాలకే పరిమితం అవుతుందని, న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని అశ్వారావుపేట రైతులు హెచ్చరిస్తున్నారు.

## హోలీ వేడుకలలో ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి దంపతుల సందడి

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రామచంద్రపురం లోని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి స్వగ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్సీ దంపతులు చిన్నారులు, మున్సిపాలిటీ కార్మికులతో కలిసి రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను హోరెత్తించారు. ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి రంగులు పోస్తూ ఆనందంగా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను చిన్నా-పెద్దా తేడా లేకుండా అందరూ జరుపుకుంటారని తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాలలో సరికొత్త ఆనందాలను నింపాలని ఆకాంక్షించారు. రంగులు చల్లుకునే సమయంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంతో వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సదస్సులో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



ఖమ్మం: లోకల్ గైడ్:నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామ



సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలిప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి.. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి.మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ 5 ట్రాక్టర్ల స్వాధీనం

6 గురి అరెస్ట్ ఎస్సై నవీద్



నారాయణపేట మార్చి 3 లోకల్ గైడ్: కృష్ణ మండలంలో అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం మోపారు.అక్రమ ఇసుక రవాణాపై కట్టడి చర్యలలో భాగంగా, కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడ్డేబల్లూరు గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో మంగళవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది,కృష్ణ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఒక టిప్పర్, 5 ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన 6 మంది వ్యక్తులను అరెస్ట్ చేశామని వారి పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ తెలిపారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, నిల్వలు మరియు అమ్మకాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి అక్రమ కార్యకలా పాలపై సమాచారం ఉన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామ ని ఎస్ఐ హెచ్చరించారు.

# అగ్నిప్రమాద బాధితులకు బిఆర్ఎస్ నేతల అండ

## రూ.30 వేల ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మండలంలోని కోయరంగాపురం గ్రామ పంచాయతీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాసటగా నిలిచారు. మానవత్వంతో స్పందించి తక్షణ సాయం అందించి వారిలో ధైర్యాన్ని నింపారు. కోయరంగాపురం గ్రామానికి చెందిన కారం మల్లయ్య నివాసం సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. నిమిషాల వ్యవధిలోనే నిరుపేద కుటుంబానికి చెందిన సర్వస్వం కాలి బూడిదయ్యాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మండల నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వారు తక్షణమే స్పందించారు. ఈ రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు సుమారు 30 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు, మరియు వంట పాత్రలను పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ చిన్నంశెట్టి వెంకట నరసింహం ఐదువేలు, మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణ రావు ఐదువేలు చొప్పున నగదు సహాయాన్ని అందజేశారు. గుమ్మడివల్లి పార్టీ నాయకులు సైతం నిత్యావసర సరుకులు, నగదు రూపంలో తమ వంతు సాయం అందించారు. మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో ఫోన్లో మాట్లాడి బాధితుల దయనీయ స్థితిని వివరించారు. తక్షణమే వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ బాధితులకు తప్పకుండా ఇల్లు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండల తహశీల్దార్‌తో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన అందజేయాలని నేతలు కోరారు.మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కూడా బాధితులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. తాను వేరే పనిపై దూరంగా ఉన్నానని, త్వరలోనే స్వయంగా వచ్చి పరామర్శిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నాయకులు జూపల్లి రమణ రావు, చిన్నంశెట్టి వెంకట నరసింహం, సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, డా. భూక్యా ప్రసాద్, జుజ్జూరపు శ్రీరామమూర్తి, జీవన్ రావు, కోయరంగాపురం సర్పంచ్ సోడెం చిన్న గంగమ్మ, చందా లక్ష్మీ నర్సయ్య, పుట్ట సత్యం, మాజీ ఎంపీటీసీ తిరుపతి రావు, మరియు ఇతర నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్న నాయకులకు మరియు దాతలకు బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపింది.

# కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 03(లోకల్ గైడ్ న్యూస్):హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి అన్నారు.బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు,రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు జల్లుకుంటూ పోలీస్ కమిషనర్ దంపతులతో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్స్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ సాంప్రదాయ పద్ధతిలో ,ఆనందోత్సాహాల నడుమ హోలీ పండుగ వేడుకలను జరుపుకుంటూ అధికారులు, సిబ్బందికి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోలీ పండుగ సౌహార్దం, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రణాళిక విజయవంతంవచేయాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట మార్చి 3:(లోకల్ గైడ్ ):రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ను విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.ప్రజాపాలన అమలుపై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరిగిన సమావేశంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని కోరారు.

# యుద్ధం వద్దు..శాంతి చర్చలే ముందుండాలి

-ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మధ్య ప్రాచ్య ప్రాంతంలో శాంతి, భద్రతలకు భంగం కలిగించే విధంగా సామ్రాజ్యవాద శక్తులు వ్యవహరించడం ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్, అమెరికా దాడులు జరపడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. యుద్ధం వల్ల సాధారణ ప్రజలే ఎక్కువగా నష్టపోతారని, ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యుద్ధ చర్యలను తక్షణమే నిలిపివేసి, సమస్యలను శాంతి చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రపంచ దేశాలు ఉద్రిక్తతలను తగ్గించే దిశగా కృషి చేయాలని, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలు జోక్యం చేసుకుని శాంతి స్థాపనకు చర్యలు తీసుకోవాలని పార్ నంది శ్రీకాంత్ కోరారు. "యుద్ధం వద్దు-శాంతి ముద్దు" అనే నినాదంతో ప్రజలు శాంతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చింది.

# ఆదివాసీలపై అటవీశాఖ దాడులు అమానుషం

## ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ ధ్వజం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :దశాబ్దాలుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలపై అటవీశాఖ అధికారులు దాడులకు తెగబడటం అత్యంత హేయమైన చర్య అని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం అశ్వారావుపేట మండలం ఉడుములబండ గ్రామంలో అటవీశాఖ అధికారుల దాడిలో గాయపడిన ఆదివాసీ, దళిత కుటుంబాలను ఆయన పరామర్శించి, వారికి పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బాధితులు తమ ఆవేదనను కేశవ గౌడ్ ముందు వెళ్లగక్కారు. గత 35 ఏళ్లుగా తాము ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, కానీ ఇటీవల అటవీశాఖ అధికారులు కనికరం లేకుండా తమపై దౌర్జన్యం చేస్తున్నారని వారు వాపోయారు. అధికారుల దాడిలో ఓ ఆదివాసీ యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ప్రాణాలు తీసేంతగా అధికారులు వ్యవహరించడంపై కేశవ గౌడ్ మండిపడ్డారు. ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసే అటవీశాఖ చర్యలను వెంటనే నిలిపివేయాలని, భూమిపై హక్కు కల్పించాలని, తరతరాలుగా సాగు చేసుకుంటున్న ఆదివాసీల భూములు వారికే చెందాలని, గాయపడిన యువకుడికి మెరుగైన వైద్యం అందించి, ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆదివాసీల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరైనది కాదని, తక్షణమే ఈ దాడులు ఆపకపోతే, బాధితుల పక్షాన ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాగారం రాంబాబు, నేతలు కనితి సుబ్బారావు, కనితి మల్లేష్, మరియు ఆధార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య కు శుభాకాంక్షలు తెలియజేసిన..కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం మార్చి 3 తల్లాడ :లోకల్ గైడ్ :తల్లాడ మండలం మల్లవరం గ్రామం లో హోలీ పండగ సందర్భంగా తల్లాడ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా అంజయ్య మల్లవరం గ్రామంలో ఘనంగా ఇంటి దగ్గర కి వెళ్లి హోలీ పండుగ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, సర్పంచులు గుర్రం శీను, కటికి కిరణ్ కుమార్,మాజీ సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ మల్లికార్జున రావు, తాళ్ల వెంకటేశ్వర్లు, కొల్లిపాక వెంకటనారాయణ, మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసరావు పలువురు నాయకులు కలిసి భూక్య అంజయ్య కి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామ దహనం దగ్గర మహిళ పై దాడి

## ఇరువర్గాల మధ్య ఘర్షణ



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 03 : సోమవారం రోజున రాత్రి కామారెడ్డి పట్టణం రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ల దగ్గర ఒక వర్గం కామదాహ నం చేస్తుండగా కొందరు మరో వర్గం వారు మహిళలపై దాడి చేయడం తో స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి గొడవలకు దారితీసింది. పరిస్థితి తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను శాంతింప చేసి కామదానం సజావుగా జరిగింది. దీంతో మహిళను హాస్పిటల్లో చికిత్సలు చేయించారు. ఇలాంటి మంచినీయా సంఘటనలు జరగకుండా పోలీసులు రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పోలీసులు పహారా నిర్వహించారు. పోలీసులు పెట్రోలింగ్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. తిరిగి ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 03:జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తో చర్చించారు. బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నందుకు గానూ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సీఎం అభినందించారు.అదేవిధంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని సీఎం హామీ ఇచ్చార ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు తెలిపారు.

# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

-బేరి రామచంద్ర యాదవ్ నివాళులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైటెక్ సిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూలదండలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ వేడుకలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి లక్ష్మణ్ తదితర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, అభిమానులు హాజరై నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, అనంతరం ఏకగ్రీవంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం శ్రీపాదరావు ప్రజాభిమానాన్ని చాటిందని నాయకులు గుర్తు చేశారు. బీఎస్సీ, ఎల్ఎల్ఎం పూర్తి చేసి న్యాయవాదిగా అనేక మందికి సేవలందించిన ఆయనను ప్రజల మనిషి, పేదల పెన్నిధిగా కొనియాడారు. తండ్రి బాటలోనే ప్రజాసేవలో ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు, అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి03(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక



కార్యక్రమం అమలుపై హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి.

# గ్రామ వికాసానికి వ్యవసాయ విద్యార్థుల ముందడుగు

మల్లాయిగూడెంలో ఉచిత పశువైద్య శిబిరం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ మార్గదర్శకత్వంలో జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఆరవ రోజుకు చేరుకుంది. మంగళవారం మల్లాయిగూడెం గ్రామంలో వాలంటీర్లు నిర్వహించిన సామాజిక



సేవా కార్యక్రమాలు అటు రైతులను, ఇటు పశు పోషకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ శిబిరంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరానికి నారాయణపురం పశువైద్యులు డాక్టర్ వినయ్ హాజరయ్యారు. ఆయన గ్రామంలోని పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం పశువులలో కృత్రిమ గర్భధారణ ప్రక్రియను ప్రత్యక్షంగా నిర్వహించి చూపిస్తూ, విద్యార్థులకు మరియు రైతులకు పశుపోషణలో తీసుకోవాల్సిన శాస్త్రీయ జాగ్రత్తలను వివరించారు.అనంతరం విద్యార్థులు వేరుసెనగ సాగు చేస్తున్న రైతులను కలిసి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంటలకు ఆశించే తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మా వంటి జీవనియంత్రణ కారకాలను వాణిజ్య స్థాయిలో ఎలా ఉత్పత్తి చేయాలి, దానివల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై యువ రైతులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని వాలంటీర్లు పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా వక్కాకుతో ప్లేట్లు, గ్లాసులు మరియు స్పూన్లు తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ పరిశ్రమ ద్వారా భవిష్యత్తులో యువతకు లభించే ఉపాధి అవకాశాలను మరియు పర్యావరణ ప్రయోజనాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాలను ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డాక్టర్ పి.ఝాన్సీ రాణి మరియు డాక్టర్ శ్రీజన్ లు సమన్వయం చేశారు. గ్రామంలో విద్యార్థులు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం

తుమ్మల , శ్రీనివాస్ రెడ్డి , భట్టి పేదల పక్షమే అంటే మా పోరాటం లో భాగస్వామ్యం కావాలి.

బీసీ , ఎస్సీ , ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహారాజ్



ఖమ్మం లోకల్ గైడ్ : వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు .వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# మియాపూర్ లో మదీనాగూడ హాస్పిటల్ హౌస్‌కీపింగ్ మహిళ అరెస్ట్

-సీసీటీవీ ఆధారాలతో దొంగతనం కేసులో జెరిబెట్టి దుర్గను

-అదుపులోకి తీసుకొని, ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదీనా గూడలోని ఓ హాస్పిటల్‌లో హౌస్‌కీపింగ్‌గా పనిచేస్తున్న జెరిబెట్టి దుర్గ (45), భర్త జె.దేవేందర్, నివాసం, శివాజీనగర్, చందానగర్ ను అరెస్ట్ చేశారు. 2026 ఫిబ్రవరి 26న చందానగర్‌లోని అపర్ణ హిల్ పార్క్ సిల్వర్ ఓక్స్ నివాసి 43 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుంది. 2026 ఫిబ్రవరి 25 రాత్రి హాస్పిటల్ గదిలో ఉన్న తన బ్యాగ్‌లోని బంగారు, వెండి ఆభరణాలు కనిపించక పోవడంతో అనుమానం వ్యక్తమైంది. సీసీటీవీ ఆధారాలపై దర్యాప్తు చేసి నిందితురాలిని అదుపులోకి తీసుకుని, ఆమె వద్ద నుంచి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఆస్తి వివరాలు ఇలా ఉన్నాయి. బంగారు గొలుసు-3 తులాలు, బంగారు గాజులు-2 (3 తులాలు), చెవి రింగు-1 (1 తులం), వెండి గజ్జెలు-2 (2 తులాలు), వెండి మెట్టెలు-1 (0.5 తులం), సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒంటరిగా ఉన్న రోగుల బంధువులను లక్ష్యంగా చేసుకుని దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోటుచేసుకుంది. హాస్పిటల్‌కు అవసరమైన వస్తువులు మాత్రమే తీసుకెళ్లాలి. విలువైన ఆభరణాలు వెంట పెట్టుకోవద్దు. అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి పోలీసులు సూచిస్తున్నారు.

# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు స్వల్ప గాయాలు



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి 03 : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం మర్కల్ గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ఎదురుగా వెళ్తున్న లారీని మంగళవారం ఆర్టిసి బస్సు ఎనక నుండి ఢీకొంది ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 13 మందికి స్వల్ప గాయాలయ్యాయి దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం17z6060 నెంబర్ గల కామారెడ్డి డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ నాన్ స్టాప్ బస్సు నిజాంబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళ్తుండగా తెలిపారు అయితే బస్సు వెనకాల ఉన్న లారీ రెండుసార్లు బస్సు చేసి ముందు వెళ్తుంది ఆ క్రమంలో బస్సును తాగుతూ లారీ వెళ్ళింది వేగంతో వెళ్తున్న బస్సు ముందు వెళ్తున్న ఓవర్టేక్ చేస్తుండగా బస్సు ఢీకొంది ఈ గడ్డలలో డ్రైవర్ రేపు బస్సు ముందు భాగం పాక్షికంగా దెబ్బ తిన్నది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు ప్రమాద సమయంలో బస్సులో చాలామంది ఉన్నట్లు సమాచారం 13 మందికి మాత్రమే స్వల్ప గాయాలు వారిని ప్రాథమిక చికిత్సలు చేసి పంపించారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ఈనెల ఆరవ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు జరిగే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పూర్తి చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. 99 రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరిగే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఇతర పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ప్రగతి ప్రణాళిక లో చేపట్టే కార్యక్రమాలు అంశాలను అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం గతంలో ఏ ప్రభుత్వము అమలు చేయాలేనటువంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు అన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..

ఖమ్మం : లోకల్ గైడ్ :రెండు గంజాయి కేసుల్లో నిందితుడికి జైలు శిక్షరెండు వేర్వేరు గంజాయి కేసుల్లో నిందితుడికి ఒక్కొక్క కేసులో ఏడాది జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.ఉమాదేవి తీర్పు చెప్పారు. కొత్త లంకపల్లి గ్రామం పెనుబల్లి (వీ) ఖమ్మం జిల్లాకు చెందిన ఫ్యాన్సీ మెటీరియల్ వ్యాపారి బోయిన వెంకటరమణ (62 సం,,) పై 2024, 2025 లో వియం.బంజరా పోలీస్ తనిఖీలలో గంజాయితో పట్టుబడిన బోయిన వెంకటరమణ ను విచారించగా గంజాయి తాగే అలవాటు ఉన్న నిందితుడు తన గ్రామం లంకపల్లి నుండి భద్రాచలం వెళ్ళి అక్కడ కొన్ని రోజులు ఉండి అక్కడ నుండి కురమనూరు గ్రామం, కలిమేరు మండలం, మల్కనగిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి గంజాయి కొనుగోలు చేసి వియం. బంజారా పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయించేవాడని గుర్తించి పోలీస్ స్టేషన్ లో చీణూా, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ ముత్తులింగం , ఎస్సై వెంకటేష్ , అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ సైదులు, రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## రాజీవ్ంథీనగర్ బస్తి అధ్యక్షుడిగా ఆనంద్

రాజీవ్ గాంధీనగర్ బస్తీ అధ్యక్షుడిగా ఎంఆర్పీఎస్ నాయకుడు చిట్యాల ఆనంద్ మాదిగ విజయం సాధించారు.





కుత్బుల్లాపూర్ మార్చి 3 ( లోకల్ గైడ్ ప్రతినిధి)నూతనంగా జరిగిన రాజీవ్ గాంధీ నగర్ బస్తి అధ్యక్షుడిగా ఆనంద్ విజేతగా గెలుపొందారురహమత్నగర్ రాజీవ్ గాంధీనగర్ బస్తీ అధ్యక్షుడిగా ఎంఆర్పీఎస్ నాయకుడు చిట్యాల ఆనంద్ మాదిగ విజయం సాధించారు . ఆదివారం జరి గిన ఎన్నికల్లో మొత్తం 810 ఓట్లకుగాను 765 ఓట్లు పోలయ్యాయి. ఆనంద్ కు 423 ఓట్లు వచ్చాయి. సమీప అభ్యర్థి శాంతకుమార్ 323 ఓట్లు లభించాయి. దీంతో వంద ఓట్ల మెజా రిటీతో చిట్యాల అనంద్ విజయం సాధించారని ఎన్నికల అధికారి సనీల్ పవార్ ప్రకటించారు. ఈ మేరకు ధ్రువీకరణ పత్రం ఆయనకు అందజే శారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ఆనంద్ బస్తీ నాయకులు లక్ష్మయ్య, స్వామి చెన్నయ్య, గుర్రాల బాల రాజు, మూర్తి తదితరులు అభినందించారు. బస్తీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు ఆనంద్ కుమార్ కు ఎమ్మెల్యే

## దేశ వ్యాప్తంగా జరిగే కుల గణనలో బీసీలను చేర్చాలి

బీసీలను లెక్కించకుంటే కులగణనుబహిష్కరిస్తాం.బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ మార్చి 3 (లోకల్ గైడ్ తెలంగాణ)2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ 1931 సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత బీసీల మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా గత సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన జనగణతో పాటు కులగణను కూడా చేపడతామని నిర్ణయం తీసుకున్నారని కానీ జనవరి 22, 2006 రోజున కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో 12వ ప్రశ్న లో మీరు ఎస్సీనా, ఎస్టినా లేదా మీరు ఇతరుల అని అడిగిందని ఇతరులు అన్నచోట ఓబీసీ నా అని ప్రశ్నావళిలో అని అడిగితే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏముందని జాజుల ప్రశ్నించారు. ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చక పోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో తేలుకుంటే బడ్జెట్, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా ఒక హక్కుగా చట్టబద్ధంగా దక్కకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ కులగణను కూడా చేర్చాలని లేకపోతే దేశవ్యాప్తంగా జరిగి కులగణను బహిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో::బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ యువజన పట్టణ కార్యదర్శి ధోనీటి శేఖర్, బీసీ యువజన విద్యార్థి నాయకులు నక్క నాగరాజు, దోనేటి అశోక్ ముదిరాజ్,బొమ్మకంటి హరి, బంటు మహేష్, దాసరి వంశీ, శ్రీనివాస్ యాదవ్,నక్క సాయి, కుమార్,రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్

ఖమ్మం :లోకల్ గైడ్ :ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తుంది.ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం 1. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ 2. ఆరోగ్యం 3. అరైవ్.. అలైవ్ 4. సంక్షేమం 5. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట 6. రైతు సంక్షేమం.. వ్యవసాయం 7. విద్య 8. యువత.. క్రీడలు 9. మహిళలు 10. పర్యావరణం మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్

# అడవి బిడ్డలపై అటవీ శాఖ అరాచకం!

ఉడుముల బండలో ఆదివాసీల ఆర్తనాదాలు!

వందల మంది ఫారెస్ట్ పోలీసులతో దండయాత్ర!

35 ఏళ్ల సాగు భూమి కోసం బాధితుల ఆర్తనాదాలు

మహిళలని చూడకుండా విచక్షణారహితంగా దాడి






అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అడవిని నమ్ముకుని, మట్టిని నమ్మి మూడు దశాబ్దాలకు పైగా బతుకు బండిని లాగుతున్న వలస ఆదివాసీలపై అటవీ శాఖ అధికారులు తమ ప్రతాపాన్ని చూపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ఫారెస్ట్ రేంజి పరిధిలోని ముద్దులమడ గ్రామ పంచాయతీ ఉడుముల బండ గ్రామ అటవీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులపై అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు జరిపిన దాడి నాగరిక సమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములకు పట్టాలు పంపిణీ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం వలస నెపంతో ఆదివాసీల నోటికాడి కూడును లాగేసే కుట్రలు జరుగుతున్నాయి.గడిచిన 35 ఏళ్లుగా ఆ భూమినే నమ్ముకుని జీవిస్తున్న వలస ఆదివాసీల పొలాలపై అకస్మాత్తుగా అటవీ శాఖ కన్ను పడింది. స్థానిక గిరిజనుడు ఒకరు వ్యక్తిగత కక్షతో ఇచ్చిన ఫిర్యాదునే సాకుగా తీసుకున్న అధికారులు, వందలాది మంది ఫారెస్ట్, పోలీసు బలగాలతో ఆదివాసీ గూడెంపై దండయాత్రకు దిగారు. సాగు చేసుకుంటున్న భూముల్లోకి చొరబడి, అడ్డుకున్న వారిని పశువుల కంటే హీనంగా బాదారు. మహిళలని చూడకుండా దాడి చేశారు. అధికారుల దాష్టీకం ఏ స్థాయిలో ఉందంటే ఎదురు తిరిగిన మహిళలను కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు గిరిజనులు తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం వారు అశ్వారావుపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ భూమే మా ఆధారం అని కాళ్లావేళ్లా పడి మొక్కుతున్నా, అధికారుల మనసు కరగకపోగా, బూతు పురాణంతో గిరిజనులను అవమానించడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి పోడు పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వం, ఉడుముల బండ వలస ఆదివాసీల విషయంలో ఎందుకు మొండిగా వ్యవహరిస్తోందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. వలస ఆదివాసీలనే నెపంతో పట్టాలు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం. గతంలో ఖమ్మం వెలుగుమట్లలో జరిగిన భూదాన భూముల విధ్వంసం తరహాలోనే, ఇప్పుడు అశ్వారావుపేట మండలంలో గిరిజనుల పొలాలపై పడ్డారు. ఇది ప్రభుత్వ ప్రేరేపిత దాడి అని నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. బాధిత గిరిజనులు గడిచిన కొంతకాలంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే,



ఐటిడిఏ పిఓ చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది. ప్రజాప్రతినిధులు ఓట్ల సమయంలో కనిపించి, బతుకు పోరాటంలో అండగా నిలవకపోవడంపై ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉడుముల బండ వలస ఆదివాసీలకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడ్డ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ వారి దాడిలో గాయపడ్డ గిరిజనులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని, గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా కోడి భూములకు వెంటనే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని, కారణంగా గిరిజనులపై దాడి చేసి దుర్భాషలాడిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా గిరిజనులను ఏకం చేసి, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.


## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల..పాండురంగ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించు కుని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ డివిజన్ ఇసుక భావి కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యునూస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి తుమ్మల పాండురంగ రెడ్డి ఉపవాస విరమణ చేశారు. అనంతరం సమాజ శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, దానధర్మాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అమీన్పూర్ ప్రాంత అభివృద్ధికి అన్ని వర్గాల సహకారం అవసరమని తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం ప్రాంతంలో సామరస్య వాతావరణ మరింత బలపరచింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యూసుఫ్, కోఆప్షన్ సభ్యులు యునూస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ మత పెద్దలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలతో తెరుచుకున్న ఆలయాలు







శంషాబాద్, మార్చి 3: (లోకల్ గైడ్); చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం ప్రత్యేక అలంకారాలు, అభిషేకాలు, హారతులు అనంతరము శంషాబాద్ మండలంలో ఉన్న పలు ఆలయాలను అధికారులు ,అర్చకులు అధికారికంగా మూసివేశారు. సాయంత్రం చంద్రగ్రహణము పూర్తయిన తర్వాత శాస్త్రోక్తంగా అర్చకులు సంప్రోక్షణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలతో తిరిగి ఆలయాలు తెరిచారు . శంషాబాద్ పట్టణంతో మండలంలోని సిద్దలగుట్ట దేవాలయము, అమ్మపల్లి, శ్రీరామనగరం దివ్య క్షేత్రము, రామంజపూర్ బాలాజీ వెంకటేశ్వర ఆలయం, ధర్మగిరి తదితర క్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా హోలీ సంబరాలు



షాబాద్: మార్చి 3: (లోకల్ గైడ్); హోలీ పండుగ మంగళవారము శంషాబాద్ ప్రాంతంలోని పలుచోట్ల హోలీ వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రకారం అధికారికమైన సెలవు ప్రకటించడంతో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, యువత ఆనందోత్సాలతో పండుగ వేడుకలు జరుపుకున్నారు. రంగులు జల్లుక్కని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## మున్నూరు కాపు సంఘం మార్చి 05 న ప్రేంనగర్ న్యూ హఫీజ్ పేటలో

-నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంకు

-మున్నూరు కాపు సంఘం, సోదరులు అందరికీ ఇవే మా ఆహ్వానం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్పేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం 2026 మార్చి 05 గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రేమనగర్, న్యూహఫీజ్పేట్లో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు కుల పెద్దలు,బాంధవ్యులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం నిర్వాహకులు ఆహ్వానించారు. నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించి, సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యత, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ప్రేమనగర్, న్యూహఫీజ్పేట్, హైదరాబాద్- 500049 ఆయోజకులు: హఫీజ్పేట్ మున్నూరు కాపు సంఘం, న్యూహఫీజ్పేట్జై మున్నూరు కాపు!! జై జై మున్నూరు కాపు!!!

## బ్లడ్ మూన్ .... అరుదైన దృశ్యం సాక్షాత్కారం



శంషాబాద్ , మార్చి 3 (లోకల్ గైడ్); అరుదైన బ్లడ్ మూన్ సాక్షాత్కారం అత్యద్భుతం... మంగళవారం సాయంత్రం ఏర్పడిన చంద్రగ్రహణం లోబ్లడ్మూన్ను చూశారా..?సంపూర్ణ చంద్రగ్రహణం మొట్టమొదటి దృశ్యము అద్భుతము కనువిందు ..!ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో దగదగ మెరిసిపోయింది. భారత దేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియా సంపూర్ణ చంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాలతో పాటు ఇండియాలో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అరుదైన అద్భుత దృశ్యాన్ని తిలకించిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యాన్ని గురయ్యారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

-సైబరాబాద్ డిసిపి..ముత్యంరెడ్డి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మైనర్ బాలికను అపహరించి ఆరు నెలల పాటు నిర్బంధించి పలుమార్లు అత్యాచారం చేసిన నిందితుడికి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షేక్ నసీర్ అలియాస్ అహ్మద్ (35) 2021 అక్టోబర్ 29న ఇంట్లో ఉన్న మైనర్ బాలికను బెదిరించి అపహరించాడు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తండ్రి ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైమ్ నెంబర్1016/2021గా ఐపీసీ సెక్షన్ 363 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు బాలికను ముంబైకు తీసుకెళ్లి సుమారు ఆరు నెలల పాటు ఒక గదిలో నిర్బంధించి పలుమార్లు అత్యాచారం చేసినట్లు తేలింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా ఐపీసీ సెక్షన్లు 376(2)(ఎన్), 344, 506తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 5(ఐ) ఆర్/డబ్ల్యూ 6లను చేర్చారు. 2022 మే 11న నిందితుడిని అరెస్ట్ చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం చార్జ్షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి, పోక్సో చట్టం సెక్షన్ 5(ఐ) ఆర్/డబ్ల్యూ6 కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా ఐపీసీ 363 కింద 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,000 జరిమానా ఐపీసీ 344 కింద 3 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా ఐపీసీ 506 కింద 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా అదనంగా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. పోక్సో కేసులలో వేగవంతమైన దర్యాప్తు చేసి, సాక్ష్యాధారాలను సమగ్రంగా సమర్పించిన దర్యాప్తు అధికారులను డీసీపీ ముత్యం రెడ్డి అభినందించారు. మహిళలు, బాలికల భద్రతకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు.



రాజేంద్రనగర్ మార్చి 3, (లోకల్ గైడ్) : రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం హోలీ పండుగ తో పాటు చంద్రగ్రహణం ఉండడంతో ప్రజలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హోలీ సంబరాలను జరుపుకున్నారు. పలుచోట్ల సోమవారం రాత్రి కామదాహనాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని అత్తాపూర్, హైదర్ గూడ, ఉప్పర్ పల్లి, శివరాంపల్లి, మైలార్దేవ్ పల్లి, గగన్ పహాడ్, భవాని కాలనీ, బుద్వేల్, పద్మశాలి పురం, లక్ష్మీగూడా, హౌసింగ్ బోర్డ్ కాలనీ, టి ఎన్జీవోస్ కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రేమావతి పేట్, రాజేంద్రనగర్, రాంబాగ్, పాండురంగ నగర్, నేతాజీ నగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, గణేష్ నగర్, ఆదర్శనగర్, బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ తదితర బస్తీలు, కాలనీల్లో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా హోలీ పండుగ సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. పలుచోట్ల డీజే పాటలతో యువత కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పి కార్తీక్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, జాగృతి నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి, బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ వివిధ పార్టీల నాయకులు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# వైకల్యాన్ని జయించి జాతీయ స్థాయికి :

**కళ్యాణదుర్గం మట్టిలో విరిసిన ఆణిముత్యానికి చేయూత అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**



కళ్యాణదుర్గం:సహాన క్రీడాపోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సాయం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్కష్టాలు మనిషిని కుంగదీయవు, కొత్త దారిని చూపిస్తాయని నిరూపించింది కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన కురుబ సహాన. పేదరికం, తండ్రి లేని లోటు, శారీరక వైకల్యం.. ఇవేవీ ఆమె ఆశయానికి అడ్డుకట్ట వేయలేకపోయాయి. నేడు పారా బ్యాడ్మింటన్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికై తన గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.కురుబ సహాన విజయ ప్రస్థానంగత నెల ఫిబ్రవరి 25, 26 తేదీల్లో విజయనగరంలో 'పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సహాన అద్భుత ప్రదర్శన కనబరిచింది. ప్రత్యర్థులను చిత్తు చేస్తూ విజయం సాధించి, భువనేశ్వర్‌లో జరగనున్న 7వ జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత సాధించింది. ఈ క్రీడలు మార్చి 6 నుండి 11వ తేదీ వరకు నిర్వహించబడతాయి.కన్నీటి వెనుక పోరాటంవర్లి గ్రామానికి చెందిన సహాన నేపథ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన సహానను, ఆమె తల్లి కూలి పనులు చేస్తూ అతి కష్టం మీద చదివిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, సహాన తన క్రీడా కలలను వదులుకోలేదు.అయితే ఈనెల 6తేదీ నుండి 11వరకు జరిగే జాతీయ స్థాయి పారా స్పోర్ట్స్ క్రీడా పోటీలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న క్రీడా కారిణికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేయూత అందించారు.చేయూతనిచ్చిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన క్రీడాకారిణి కురుబ సహాన భువనేశ్వర్‌లో జరిగే జాతీయ పోటీలకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సహాన పరిస్థితిని చూసి వర్లి గ్రామస్తులు చొరవ తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. ట్రస్ట్ తరపున రూ.10,000/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి, సహానను ఘనంగా సన్మానించారు."సహాన వంటి ప్రతిభావంతులు ఆర్థిక కారణాల వల్ల వెనకబడకూడదు. ఆమె జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి కీర్తి తేవాలని ఆకాంక్షిస్తున్నాం.ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులుసహాన భువనేశ్వర్‌లో జరిగే జాతీయ పోటీల్లో రాణించి, బంగారు పతకంతో తిరిగి రావాలని మనమందరం కోరుకుందాం!


## హోలీ కానుకగా బంజారాలకు మిక్సీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**నియోజకవర్గంలోని అన్ని తాండాలకు స్వంత నిధులు రూ 21లక్షల 30వేల రూపాయలు విలువ చేసే మిక్సీలు అందజేత**



కళ్యాణదుర్గంబంజారాలు అత్యంత ప్రత్యేకంగా, ప్రతిష్టాత్మకంగా జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తాండాలలో నివసిస్తున్న ప్రతి ఇంటికి పండుగ మరింత సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కానుకగ తన స్వంత నిధులలు 21,30,000 లక్షల రూపాయలతో 710 మిక్సీలను పంపిణీ చేశారు..నేడు నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలంలోని ఎగువ తాండా, దిగువతాండా, లక్ష్మీపురంతాండా గ్రామాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి, సర్పంచులు రామ్మోహన్, లాల్ కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉమేష్, భోగేష్, వాలేనాయక్ లతో కలసి మిక్సీలను పంపిణీ చేయగా, కంబదూరు మండలం చెవిటి వంక తాండాలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు, నాగరాజు, స్థానిక నాయకులతో కలసి కానుకలను అందజేయగా, కుందుర్పి మండలం ఎస్ మల్లాపురం గ్రామంలో నాగభూషణ చౌదరి, రాజేష్, మండల కన్వీనర్ ధనుంజయ, రాఘవేంద్ర బాబు, స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేయగా, బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి వంకతాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, ఇరిగేషన్ డైరెక్టర్ బాల లోకేష్, మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచులు తిమ్మప్ప చౌదరి, రామకృష్ణ నాయక్, గ్రామ కన్వీనర్ మధుసూదన్, రవీంద్ర నాయక్ తదితరులతో కలసి పంపిణీ చేయగా, శెట్టూరు మండలం మాకోడికి తాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, బాల లోకేష్, కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, గురుప్రసాద్, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ మురళి, షేక్యానాయక్ తదితరులతో కలసి మిక్సీలను అందజేశారు.

## శిథిలావస్థలో పెళ్ళకూరు తాసిల్దార్ కార్యాలయం.







పెళ్లకూరు, తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా నిలిచిందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గోడల పగుళ్లు రోజురోజుకూ విస్తరిస్తుండగా, స్లాబ్ పెచ్చులు ఊడిపడటం సర్వసాధారణ దృశ్యంగా మారింది. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, సేవల కోసం వచ్చే ప్రజలు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ లోపలికి అడుగుపెడుతున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రభుత్వ సేవలు పొందాల్సిన పరిస్థితి ఏర్పడటం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. అభివృద్ధి పేరుతో భారీ ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వానికి, కనీస భద్రతా ప్రమాణాలు కూడా లేని ఈ కార్యాలయం అద్దం పట్టుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే కార్యాలయాలే దృఢంగా లేకపోతే సుభిక్ష పరిపాలన ఎలా సాధ్యమవుతుందో అధికారులే సమాధానం చెప్పాలంటూ మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విజయవాడలో అంగన్వాడీల అరెస్టులకు నిరసనగా కళ్యాణదుర్గంలో ర్యాలీ

**అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో ఆందోళన**



కళ్యాణదుర్గం 3:విజయవాడలో అంగన్వాడీ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసిన ఘటనకు నిరసనగా కళ్యాణదుర్గంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీగా వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు రంగనాథ్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు తిప్పీరమ్మ, కార్యదర్శి పాతక్క మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న మహాధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను లాఠీలతో కొట్టడం వల్ల కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, గ్రాట్యూటీ కల్పించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ప్రాజెక్టు స్థాయిలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు.మార్చి 2న విజయవాడలో నిర్వహించిన మహాధర్నాకు ముందు నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియూ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సిఐటియూ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో సేవ్ ఆర్ డి టి పోస్ట్ కార్డ్ లు విడుదల.



కళ్యాణదుర్గం ఆర్ డి టి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని.మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త శ్రీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమం భారీ బహిరంగ సభ!బడుగు బలహీన వర్గాల పేద ప్రజల గుండె చప్పుడు అయినటువంటి ఆర్డిటి సంస్థ.ఈ ఆర్ డి టి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి అనంత పేద ప్రజల బాగోగులను కాపాడాలని మాజీ ఎంపీ శ్రీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో.ఈ నెల 10వ తేదీన కుందుర్పి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభతో..సేవ్ ఆర్డిటి లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా నేడు బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో ఫాదర్ విగ్రహం వద్ద సేవ్ ఆర్ డి టి అంటూ పెద్ద నినాదాలతో పోస్ట్ కార్డులను విడుదల చేయడం జరిగింది.ఎస్సీ ఎస్టీ బీసీల పేద ప్రజల గుండె చప్పుడు ఆర్డిటి సంస్థ ఇటువంటి సంస్థ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆర్ డి టి సేవలు ఆగిపోవడం జరుగుతుంది ఆస్తులు అమ్మకానికి మొదలు పెట్టడం జరుగుతుంది కావున ఆర్ డి టి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి..అనంత పేద ప్రజలను కాపాడాలని.ఆర్డిటి సంస్థను కాపాడుకోవాలని దృఢ సంకల్పం మన మాజీ ఎంపీ తలారి రంగయ్య అధ్యక్షతన ఈ నెల 10వ తేదీన కుందుర్పి మండల కేంద్రంలో భారీ ఎత్తున లక్ష పోస్టు కార్డుల ఉద్యమం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు ఈ బహిరంగ సభకు బ్రహ్మసముద్రం మండలం నుండి ఆర్ డి టి లబ్ధిదారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చిన కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో.మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పూజ, స్థానిక ఎంపీటీసీ, వైసీపీ జిల్లా పంచాయతీ విభాగం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పై ఇంటి మంజునాథ్, సర్పంచులు గంగాధర, ఎంపీటీసీలు బాదపల్లప్ప,శివన్న, నగేష్, మాజీ సర్పంచ్ టవల్ వెంకటేశులు,మాజీ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్రి స్వామి, మండల వైస్ కన్వీనర్ కొండాపురం రాము, మండల యూత్ కన్వీనర్ ఎసఫ్, మండల రైతు సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు వైఎస్ఆర్ శరణప్ప, మండల పంచాయతీ విభాగం అధ్యక్షులు యు మహాలింగ, మండల బీసీ సెల్ అధ్యక్షులు మంజు, మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు జనార్ధన్, మండల లీగల్ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, వైసిపి యూత్ మారుతి, బ్రహ్మ సముద్రం గ్రామ అధ్యక్షుడు శివలింగ గ్రామ కమిటీ కార్యదర్శి ఉప్పర తిప్పేస్వామి, రాజ వన్నూరస్వామి, మరియు వైసిపి కార్యకర్తలు ఆర్ డి టి లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉన్నం హనుమంతరాయ చౌదరి ని పరామర్శించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



కళ్యాణదుర్గం :అనంతపురం, జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురంలోని సవేరా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ నేడు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు.ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న హనుమంతరాయ ఆరోగ్య పరిస్థితిని ఎంపీ వారి కుమారుడు మారుతీ చౌదరి ని మరియు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పెద్దాయన త్వరగా కోలుకోవాలని, మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ సమయంలో టీడీపీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న యువకులు మహిళలు..



దేవరకద్ర :దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా సోమవారం రాత్రి వివిధ వాడలో కామదాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి మరుసటి రోజు పిల్లలు మహిళలు యువకులు మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ పండుగ సంబరాలు ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు.ఉదయం నుండే చిన్నారులు, యువకులు ,వ్యాపారస్తులు,ఉద్యోగులు అందరూ కలిసి హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రంగులు పూసుకోవటమే కాకుండా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.చిన్న పెద్ద తేడాలేకుండా కులమతాలకతీతంగా ఆప్యాయంగా ఒకరు ఒకరు రంగులు పూసుకోవడం జరిగింది.

# సమాచార హక్కుతో అధికార యంత్రాంగంపై దండయాత్ర

**సిర్పూర్ టి మండల ఎంపిడిఓ ఆఫీసులో ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు "ప్రాసెసింగ్" పేరుతో నిలిపివేతపై గళమెత్తిన డోర్పల్లి వాసి**




ఆసిఫాబాద్ జిల్లా మార్చ్ :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద ఒక ఘాటైన వినతి దాఖలైంది. సిర్పూర్ (టి) మండలం డోర్పల్లి గ్రామానికి చెందిన జాడి మనిషి అనే పేద దరఖాస్తుదారు, తనకు మంజూరు కావాల్సిన ఇందిరమ్మ ఇల్లు ఇప్పటికీ "ప్రాసెసింగ్" పేరుతో నిలిచిపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం అధికారులను నిలదీశారు.

### చట్టప్రకారం సమాచారం ఇవ్వాలి ప్రతి పేజీ ధృవీకరణతో తెలుగులోనే అందించాలి

దరఖాస్తుదారు స్పష్టంగా సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 2(ఎఫ్), 6(1), 4(1)(బి), 4(1)(సి)(డి), 5(3), 7(1), 6(2), 6(3), 8(3), 21(1) తదితర నిబంధనలను ప్రస్తావిస్తూ పూర్తి సమాచారాన్ని గడువులోగా, ప్రతి పేజీని ధృవీకరించి, తెలుగు భాషలో అందించాలని డిమాండ్ చేశారు.ఆర్టీఐ నియమాలు 2012లోని రూల్ 3, 4, 5 ప్రకారం పేదరిక రేఖ కింద (బీపీఎల్) వర్గానికి చెందిన దరఖాస్తుదారులకు ఫీజులు, జిరాక్స్ ఖర్చులు మినహాయింపు ఉన్నందున, ప్రభుత్వ నిబంధనల మేరకు సమాచారం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని కోరారు.

### రాజ్యాంగ హక్కుల ఆధారంగా ప్రశ్నలు

భారత రాజ్యాంగంలోని ప్రవేశిక, ఆర్టికల్ 51(ఏ) ప్రకారం పౌరుడిగా తన బాధ్యతలో భాగంగా ఈ సమాచారాన్ని అడుగుతున్నానని, ఇది తన రాజ్యాంగ హక్కు అని దరఖాస్తుదారు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పులు (సివిల్ అప్పీల్ నెం. 137/2018, 436/2018 తేదీ 15-02-2019) ప్రకారం పారదర్శకతను పాటించాలని అధికారులకు గుర్తుచేశారు.

### దరఖాస్తు నెంబర్ 195639/280494 ఎందుకు నిలిచిపోయింది

డోర్పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి తన ఇంటి ముందు ఫోటో తీసి దరఖాస్తు నెంబర్ 195639/280494 కింద ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు స్వీకరించినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదని, తన మొబైల్ ఫోన్ ద్వారా స్థితి పరిశీలించినప్పటికీ సిర్పూర్ (టి) మండల ఎంపీడీవో కార్యాలయంలో "ప్రాసెసింగ్"లో ఉందని చూపెడుతోందని వెల్లడించారు.

### ఈ నేపథ్యంలో ఆయన సంధించిన ప్రశ్నలు ఇవి:

ఏ అధికారి స్వచ్ఛంద నిర్ణయంతో దరఖాస్తును ప్రాసెసింగ్‌లో నిలిపివేశారు?సెక్షన్ 4(1)(సి)(డి) ప్రకారం ఆ నిర్ణయానికి గల స్పష్టమైన కారణాలు ఏమిటి?చట్టం ప్రకారం ఎన్ని రోజుల్లో ఇల్లు మంజూరు చేయాలి?ఎప్పటి నుండి ఈ దరఖాస్తు ప్రాసెసింగ్‌లో ఉంది?ఆలస్యం జరిగితే బాధ్యులపై ఏమి చర్యలు తీసుకుంటారు?

### అధికారులపై హెచ్చరిక

సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం అడిగే హక్కు పౌరుడిదే గానీ, "ఎందుకు అడుగుతున్నారు?" అని ప్రశ్నించే హక్కు అధికారులకు లేదని దరఖాస్తులో స్పష్టం చేశారు.అదేవిధంగా, సెక్షన్ 21(1) ప్రకారం తప్పుడు, అసంపూర్ణ, తప్పుదోవ పట్టించే సమాచారం ఇస్తే సంబంధిత అధికారిపై రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చని హెచ్చరించారు. ఈ సమాచారం తమ వద్ద లేకుంటే సెక్షన్ 6..3..ని అనుసరించ గలరు

### సెక్షన్ 4(1)(బి) ప్రకారం 17 అంశాల సమాచారం ఇవ్వాలి

ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కార్యాలయం తమ వద్ద ఉన్న సెక్షన్ 4(1)(బి) ప్రకారం 17 అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రతి పేజీ ధృవీకరణతో జిరాక్స్ ప్రతుల రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలి

ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో ప్రాసెసింగ్‌లో ఉన్న స్థితిని తొలగించి, తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సంబంధిత ఉత్తర్వుల ప్రతిని తనకు అందజేయాలని దరఖాస్తుదారు కోరారు. లేకపోతే ఆలస్యానికి బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

### ప్రజల్లో చైతన్యం అధికారుల్లో ఆందోళన

ఈ ఘటనతో సిర్పూర్ (టి) మండలంలో ప్రభుత్వ పథకాల అమలు విధానంపై చర్చ మొదలైంది. పేదల కోసం రూపొందించిన గృహ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం ఆయుధంగా మారి అధికార వ్యవస్థను ప్రశ్నించడానికి సాధారణ పౌరులు ముందుకు వస్తున్న ఈ తరుణంలో, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.సమాచార హక్కు చట్టం కింద దాఖలైన ఈ వినతి జిల్లా స్థాయిలో సంచలనం రేపుతోంది. ఇప్పుడు అధికారుల సమాధానం కోసం దరఖాస్తుదారు మాత్రమే కాదు, స్థానిక ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దేవాలయాలు మూసివేత.....



దేవరకద్ర : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో చంద్రగ్రహణం ఉండడంవల్ల మంగళవారం ఉదయం అర్చకులు పూజలు నిర్వహించి మూసివేశారు. దేవాలయ అర్చకులు సంజీవ చారి, నాగరాజు, హరి శంకర శర్మ, ఉదయం పూజలు పూజలు చేసిన అనంతరం వారి ఆధ్వర్యంలో గర్భగుడిప్రధాన ద్వారాలు మూసివేశారు. అలాగే మన్నెంకొండ కురుమూర్తి స్వామి దేవాలయాల్లో కూడా అర్చకులు ఉదయం పూజ లు చేసి ఆలయాలను మూసి వేశారు. బుధవారం ఉదయం 4 గంటలకు సంప్రోక్షణ శుద్ధి అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి.
## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి..!



పాలేరు మార్చి 03.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశం ను మంగళవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయిన మాట్లాడారు.ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు తీసివేయాలని ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు.2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా,వి బీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు.ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా 125 రోజుల పని రోజులు కల్పించాలంటే సంవత్సరానికి 3 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని ఆయన అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం నామమాత్రంగా 95 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని 125 రోజుల పని దినాలకు ఆ బడ్జెట్ సరిపోదన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి 500 ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార గడ్డపార తట్టలు టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు.ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శి లు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలెబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు,మరికంటి రాములు,పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు పెంచాలి..
## బడ్జెట్లో వారి సంక్షేమానికి ఐదు శాతం నిధులివ్వాలి.

బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు..!



పాలేరు (ప్రతినిధి )నేలకొండపల్లి:కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో దివ్యాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలని, పెన్షన్ రూ.6 వేలకు పెంచి వెంటనే అమల చేయాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దివ్యాగుల సంక్షేమానికి రూ.1669.72 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. నిధుల కేటాయింపులో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో దివ్యాంగుల సంక్షేమానికి నిధుల కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. చేయూత పెన్షన్స్ పెంపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించి, పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 26 నెలలు పూర్తవుతున్న పెన్షన్స్ పెంచడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సహాయ పరికరాల పంపిణి కోసం లబ్దిదారుల జాబితాలు తయారు అయ్యాయని ఎందుకు పరికరాలు పంపిణి చేయడం లేదని బొడ్డు బాబురావు ప్రశ్నించారు. 2024--25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పరికరాలు పూర్తిస్థాయిలో పంపిణి చేయకుండానే 2025--26 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన వారికి ఖచ్చితంగా ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.విబి--జీ రామ్ జీ బిల్లు రద్దు చేసి సరిగా చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో వికలాంగులపై దాడులు, దౌర్జన్యాలు, వేధింపులుపెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారం కోసం దివ్యాంగ్యులందరూ ఏకతాటి పైకి రావాలని పిలుపు నిచ్చారు.

## యువత క్రీడాకారులుగా ఎదగాలి
## చెరువుమాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యాక్షుడు.

రాధాకృష్ణమూర్తి..!



పాలేరు యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రధమ స్థానం సాధించిన మంగాపురంతండా జట్టు ను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని పేర్కొన్నారు. మంగాపురంతండా ను



జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలనిఆకాంక్షించారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. యువత మొత్తం కు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు కు సహకరించిన రాధాకృష్ణమూర్తి ని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

## కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి
## జాతర సందర్భంగా దారి మళ్లింపు

జిల్లా ప్రతినిధి మార్చి03(లోకల్ గైడ్ న్యూస్):నేడు జరగబోయే కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా వరంగల్ నర్సంపేట ప్రధాన రహదా పై ప్రయాణించవలసిన వాహనాలను మంగళవారం రోజు సాయంత్రం 04-00 గం" నుండి 04/03/26 రాత్రి వరకు ఈ క్రింది విధంగా దారి మళ్లించడం జరుగుతుందని తెలిపారు. వరంగల్ నుండి నర్సంపేట వెళ్లవలసిన వాహనాలు...మచ్చాపూర్,పల్లరిగూడ,మొండ్రాయి,కొత్తపల్లి,ఉప్పరపల్లి, కోనాపురం,చెన్నారావుపేట,గ్రామాల మీదుగా నర్సంపేట కు వెళ్లవలసి ఉంటుందని అన్నారు. నర్సంపేట నుండి వరంగల్ వైపు వచ్చే వాహనాలు...గిర్నిబావి,నాచనపల్లి,లక్ష్మీపురం,ఎల్కుర్తి,మచ్చాపూర్,మీదుగా వరంగల్ కి చేరుకోవాల్సి ఉంటుంది అన్నారు ఎవరికీ ఎటువంటి ఆటంకం కలుగకుండా ప్రయాణం చేయవలసిందిగా గీసుకొండ పోలీసులు తెలియజేశారు.

## తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రంగ రామన్న ఆధ్వర్యంలో హోలీ వేడుకలు మంగళవారం ఉత్సాహ భరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ప్రజలు,వ్యాపారస్తులు,చిరు వ్యాపారస్తులకు పట్టణంలోని ప్రధానమైన గల్లీలలో మోటార్ సైకిల్ ర్యాలీతో తరలి ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,రత్నం రాజన్న,కజ్జం రమేష్,గెల్లి జయరాం యాదవ్,ముత్తె వెంకట్ రాజం,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,విద్యాసాగర్,రత్నం ఐలయ్య,ఎనుగు నరేష్,పాంచారపు శ్రీనివాస్,బింగి పోశం,కందుల శ్రీనివాస్,కందుల సత్తయ్య,కోయాడ శంకర్ గౌడ్,భీమిని కనకయ్యగౌడ్,తిప్పారం రాజయ్య,కీర్తి మల్లేష్,తిప్ప శ్రీనివాస్,కన్నెవేని రాజేశం,డోలి సుకుమార్,భువనగిరి సుగుణాకర్,కుంభ ఓదెలు, నాగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి03(లోకల్ గైడ్ న్యూస్):ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మంత్రి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

## చిన్నారుల సందడితో....హోలీ పండుగ సందడి..



దేవరకద్ర,మార్చి 3 రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా చిన్నారులు మంగళవారం స్వయంగా సహజరంగులు తయారు చేసుకుని,ఆనంధోత్సవాలతో వేడుకలు జరుపుతున్నారు. పూలతో, కుంకుమతో, పసుపుతో, రంగులు సిద్ధం చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హర్షతిరేఖాలతో ఆడిపాడారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పండుగను కౌకుంట్ల మండల కేంద్రంలో చిన్నారులు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. చిన్నారుల నవ్వులు కేరింతలతో వాతావరణం కళకళలాడింది. పెద్దలు కూడా వారితో కలిసి, పాల్గొని పండగ ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ప్రకృతి స్నేహపూర్వక రంగులతో జరుపుకున్న ఈ హోలీ పండుగ అందరికీ ప్రత్యేక అనుభూతిని అందించింది. కౌకుంట్ల, దేవరకద్ర, మండలాలతో పాటు వివిధ అన్ని గ్రామాలలోని యువకులు, చిన్నారులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కౌకుంట్ల గల్లీలలో, వార్డులలో, కేకలు కొడుతూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆహ్వాన పత్రిక అందించిన శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం కమిటీ



విజయవాడ ప్రతినిధి )03 మార్చ్ 2026 విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో జరిగే కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును క్యాంప్ కార్యాలయంలో దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ కలిసి ఆహ్వానపత్రిక అందించారు. స్వామివార్ల చిత్రపటం, ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చారు.

## శ్రీ శివ లక్ష్మీ చేన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల తిరుణాల వైభవంగా. యాడికి

యాడికి మండల మార్చి 3 శ్రీ శివ





లక్ష్మీ చేన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో కమిటీ పెద్దలు.పోలీస్ శాఖ వారు ప్రజలు కు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏ సమస్యలు రాకుండా పగటిబందిగా. పోలీస్. బందోబస్తు నిర్వహించి. చెన్నకేశవస్వామిని రథం మీద ఊరేగిపు విజయవంతం చేయడమైనది ఇందులో భాగంగా ప్రజలు గ్రామ పెద్దలు.పెద్ద ఎత్తున పాల్గొనడం.జరిగింది.

## ప్రభుత్వ ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 03(లోకల్ గైడ్ న్యూస్):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు.ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్,భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం నాడు సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు.సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతల తో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు.ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారుప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతల తో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని,జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

## మెట్టుపల్లి మినీ స్టేడియంలో జగిత్యాల్ జిల్లా స్థాయిఅథ్లెటిక్స్ పోటీలు



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం. .:ఈనెల తేదీ 6/3/2026 శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర తర్డ్( 3) రియల్లీ కర్నివల్ ,రాష్ట్రస్థాయి పోటీల కొరకు జిల్లా సెలక్షన్స్ నిర్వహించబడును ఈ పోటీలో అండర్ 14 /20/మెన్ ,/ఉమెన్ బాల బాలికలు యువతీ యువకులకు పోటీలు 100 మీటర్ల రన్నింగ్ 400 మీటర్ల రన్నింగ్, 14/బాయ్స్ అండ్ గర్ల్స్ 60 మీటర్ రన్నింగ్, 600 మీటర్ల రన్నింగ్, ఈ పోటీలు ఉంటాయి వయసు14/వారికి 16-03-2012 ٌ:శీ 15-03-2014. అండర్ 20/ఏజ్ గ్రూప్ 28-03-2006 ٌ:శీ 27-03-2010 ఇది చూసుకోగలరు అని క్రీడా ఉపాధ్యాయులను కోరుచున్నాము సమయం రిపోర్ట్ ఉదయ0 :: 7 :00 గంటలకు మెట్టుపల్లి మినీ స్టేడియంలో రిపోర్ట్ చేయవలసిందిగా కోరుచున్నాము సమయపాలన తప్పనిసరి ధన్యవాదములు, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఏలేటి ముత్తయ్య రెడ్డి, మరియు సంఘం సభ్యులు ఎడ్లపురం అంజయ్య, బి కొమురయ్య, గజల్లి రామ్ దాస్ పూర్తి సమాచారానికి, మరిపెల్లి కార్తీక్ సంప్రదించగలరని కోరుచున్నాము

## డాక్టర్ పత్తిపాటి లక్ష్మీకాంతమ్మకు సేవారత్న అవార్డు...




:హైదరాబాద్ నగరంలోని బిర్లా ఆడిటోరియం లో మెగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సేవా కార్యక్రమాలకు గాను డాక్టర్ పత్తిపాటి లక్ష్మీకాంతమ్మకు సేవారత్న అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, ఎస్పై సూర్యపేట మరియు హెల్పింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డి పాల్గొన్నారు. మాతాజీ జయమ్మ సమక్షంలో అవార్డును అందజేశారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా సినీ నటుడు బాబు మోహన్ హాజరై అభినందనలు తెలిపారు.కళాకారులు, కవులు తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవారత్న అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వకారణమని డాక్టర్ పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తానని సభాముఖంగా పేర్కొన్నారు.

## ప్రజల విశ్వాసానికి ప్రతీకగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి



: ఒకప్పుడు "సర్కార్ దవాఖానకు ఎవరు వెళ్తారు?" అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. పెద్దపల్లి జిల్లా ప్రజలు విశ్వాసంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సహకారం, ఆసుపత్రి సిబ్బంది సమిష్టి కృషితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలలో రోజు రోజుకీ పురోగతి సాధిస్తోంది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సహకారంతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ నిరంతర పర్యవేక్షణ ఈ అభివృద్ధికి దోహదపడింది. గత ఫిబ్రవరి నెలలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 22,447 మంది ఔట్ పేషెంట్లు వైద్య సేవలు పొందారు. వీరిలో జనరల్ మెడిసిన్ విభాగంలో 9,758 మంది, జనరల్ సర్జరీలో 660 మంది, చిన్న పిల్లల విభాగంలో 4,263 మంది, గైనిక్‌లో 3,364 మంది, ఆర్థోలో 410 మంది, కంటి విభాగంలో 1,509 మంది, ఈఎన్‌టిలో 675 మంది, చర్మ విభాగంలో 1,039 మంది, దంత విభాగంలో 574 మంది చికిత్సలు పొందారు. అదే నెలలో 1,872 మంది ఇన్ పేషెంట్లుగా చికిత్స పొందగా, ఇందులో జనరల్ మెడిసిన్‌లో 849 మంది, జనరల్ సర్జరీలో 50 మంది, చిన్న పిల్లల విభాగంలో 433 మంది, గైనిక్‌లో 273 మంది, ఆర్థోలో 90 మంది, కంటి విభాగంలో 174 మంది ఉన్నారు. ఈ కాలంలో 54 ఆర్థో శస్త్రచికిత్సలు, 81 జనరల్ సర్జరీ ఆపరేషన్లు, 164 కంటి శస్త్రచికిత్సలు, 25 ఈఎన్‌టి ఆపరేషన్లు, 409 డెంటల్ శస్త్రచికిత్సలు నిర్వహించారు. అలాగే మొత్తం 184 ప్రసవాలు జరిపారు. ల్యాబ్ సేవలలో 27,859 పరీక్షలు, 2,062 అల్ట్రాసౌండ్ స్కాన్లు, 133 టిఫ్ఫా స్కాన్లు, 722 ఈసీజీలు, 255 టూ డీ ఎకోలు, 1,880 ఎక్స్‌రేలు, 724 ఫిజియోథెరపీ సెషన్లు నిర్వహించారు. నవజాత శిశువులకు సుమారు 700 మందికి చికిత్స అందించారు. ఆరోగ్యశ్రీ కింద 308 కేసులకు సేవలు అందించారు. ప్రత్యేకంగా 8 లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, ఒక యూరాలజీ శస్త్రచికిత్స, 9 రూట్ కెనాల్ చికిత్సలు కూడా నిర్వహించారు. ప్రజలు ఆసుపత్రిలో అందుతున్న అన్ని వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రిలో ఎక్కడైనా సేవల విషయంలో ఇబ్బందులు ఎదురైతే లేదా పేషెంట్ సర్వీస్‌పై సూచనలు, సలహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన వెల్లడించారు.



## శేరిలింగంపల్లి రాజకీయ వర్గాల్లో హర్షాతిరేకం బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు ఘనంగా





శేరిలింగంపల్లి నియోజకవర్గం :శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతూ బిజెపి పార్టీ బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. హఫీజ్ పెట్ డివిజన్ హుడా కాలనీ లోని ఆయన నివాసం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వేడుకలకు కేరాఫ్ అడ్రెస్‌గా మారింది. ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వేదికను, ఫ్లెక్సీలు, పుష్పాలతో అలంకరించి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో భాగంగా నందనం విష్ణు, కేక్ కట్ చేసి, అభిమానుల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. పలువురు బిజెపి సీనియర్ నాయకులు, బీజేవైఎం యువ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యువతలో జాతీయ భావజాలం పెంపొందించేందుకు, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రాంతంలో పార్టీ విస్తరణకు నందనం విష్ణు, కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువతకు మార్గనిర్దేశం చేస్తున్న ఆయన సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు.చిరకాల మిత్రుడైన నందనం విష్ణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పత్రిక విలేకరుడు రాజా రవి, ఆయనతో పాటు పత్రికా మిత్రులు భారత్ రిపోర్టర్ సురభి వెంకటేశ్వరరావు, అనిల్ ముదిరాజ్, మల్లాని అశోక్, కర్ర బాబు, పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వేడుకల్లో భాగంగా అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేయగా, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా ఈ జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక వర్గాల సమక్షంలో ఉత్సాహంగా, ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించబడటంతో శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రత్యేక చర్చకు దారి తీసాయి.


## అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం సిపిఎం.



వెలేరుపాడు : ):అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా 30, గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది నిద్రిస్తుండగా ధర్నా చౌక్ లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల. రమేష్ పత్రిక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. జీతాలు పెంచి న్యాయం చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాట తప్పి ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని,అరెస్టుచేసిన అంగన్వాడీలు, వారి నాయకులను విడుదల చేయాలని డిమాండు చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల డిమాండును పరిష్కరించాలని రమేష్ కోరారు.

## కౌతాళం లో బైక్ మెకానిక్ షాప్ ను గుర్తుతెలియని వ్యక్తులు షాప్ కు నిప్పులు అంటించారు





కౌతాళం మండలం మార్చ్ 03.:కౌతాళం మండలం సులేకేరి గ్రామంలో నివసిస్తున్న హరిజన సభాపతి తండ్రి రత్నప్ప అను ఇతను గత 10 సంవత్సరశీ నుండి కౌతాళం మండలం లో మెకానిక్ బైక్ రిపేర్ చేసి జీవనం సాగిస్తున్న 02/03/2026 సోమవారం రాత్రి 11:00 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినిప్పులు అంటించారు అందులో ఉన్న 3 బైక్ లు రేపేరికి వదిలినారు అవి కూడా కాలిపోవడం జరిగినది మరియు రిపేరు చేసుకోవడానికి తెచ్చిన సమానాలు ఆయిల్ అన్నీ కాలి బూడిద అయినాయి సుమారుగా అక్షరాల నాలుగు లక్షలు ఆస్తి నష్టం జరిగినదిఅని బైక్ మెకానిక్ సభపతి విలేకర్లుకు తెలిపారు.

## నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాయికాటి బాల్ రెడ్డి



మక్తల్ మార్చి 03 తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.ఎన్. వెంకటేష్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్, నూతన అధ్యక్షునిగా పి ఈ టి బైకాటీ బాల్ రెడ్డి ని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఈ నెల 3 న విలేకరుల సమావేశంలో తెలిపారు. నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు పి ఈ టి బైకాటి బాల్ రెడ్డి మాట్లాడుతూ , నాపై నమ్మకంతో నన్ను నారాయణపేటజిల్లా నూతన అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ వెంకటేష్ కి బాయికాటి బాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బాల్ రెడ్డి మాట్లాడుతూ, నేను నారాయణపేట జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, వారికి క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు పంపుతానని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన బాల్ రెడ్డి ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి .రాము అభినందించారు.

## మక్తల్ మినీ స్టేడియంలో ప్రాక్టీస్ క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని ..

మక్తల్ మార్చి 03 నియోజకవర్గ ప్రతినిధి :మక్తల్ మినీ స్టేడియంలో మంగళవారం రోజు అండర్ 14 విభాగంలో మరికల్, కంట్రీ క్లబ్ జట్ల మధ్య ప్రాక్టీస్ మ్యాచ్ స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు జట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకొని, వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక మానసిక ఆరోగ్యాన్ని అందివ్వడమే కాకుండా... మనుషుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. చిన్నారులను క్రమం తప్పకుండా క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. క్రీడా శాఖ మంత్రి అయిన వాకిటి శ్రీహరి , సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చారని, ఇందులో భాగంగా క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు చేరుకునేలా క్రీడాకారులను తయారు చేయడమే నూతన క్రీడా పాలసీ ఉద్దేశమని తెలిపారు. స్పోర్ట్స్ రిజర్వేషన్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం పెంచే ఆలోచనలో ఉందని తెలిపారు. దాదాపు 25 కోట్ల రూపాయలతో మక్తల్ మినీ స్టేడియాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నారని, అతి త్వరలో మక్తల్ మిని స్టేడియం రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ నిర్వాహకులు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కురి రవికుమార్, కోచ్ వల్లి ఉద్దీన్, నర్సింగ్, యాదవ రాజ్, భాస్కర్ గౌడ్, అన్నం పల్లి రమేష్, కడే చూర్ రాజేష్ కుమార్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా వాస్తవాలు అపోహలు.....




సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి2026 మార్చి 3 మంగళవారం:సమాజంలో జరిగే విషయాలను సేకరించి విశ్లేషించి ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రతి వ్యక్తీ జర్నలిస్టే. జర్నలిజం అనేది ఒక బాధ్యతాయుతమైన వృత్తి. అయితే అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్ట్ అవుతారు అనేది సమాజంలో ఉన్న ఒక పెద్ద అపోహ. దీని వెనుక ఉన్న అసలు వాస్తవాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.ఈ విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి ఒక ఉదాహరణ చూద్దాం. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ భారతీయ పౌరులే. అయితే ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిని బిపిఎల్ గుర్తించి వారికి మాత్రమే రేషన్ కార్డు ఇస్తుంది. దానికి కారణం వారికి కొన్ని రాయితీలు అందించడమే. అంతమాత్రాన రేషన్ కార్డు లేని వారు దేశ పౌరులు కాకుండా పోరు కదా జర్నలిజం కూడా సరిగ్గా అంతే. ప్రజల కోసం వార్తలు రాసే ప్రతి ఒక్కరూ జర్నలిస్టులే కానీ ప్రభుత్వపరమైన నిర్దిష్ట అవసరాల కోసం కొందరికి మాత్రమే ప్రభుత్వం అక్రిడేషన్ మంజూరు చేస్తుంది.సంస్థల చట్టబద్ధత ఎంసిఏ రిజిస్ట్రేషన్వార్తలు అందించే ప్రతి డిజిటల్ మీడియా పత్రిక లేదా న్యూస్ ఏజెన్సీ చట్టబద్ధంగా పనిచేయాలి. దీనికోసం కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఎంసిఏ వద్ద ఆయా సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకుంటాయి. ఈ ఎంసిఏ రిజిస్ట్రేషన్ అనేది ఆ సంస్థ యొక్క మనుగడకు చట్టబద్ధతను లీగల్ ఇన్ టీఐటీవై కల్పిస్తుంది.మరి అక్రిడేషన్ కార్డు దేనికిమీ వార్తా సంస్థకు ఎంసిఏ రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ అందులో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం అధికారికంగా కల్పించే కొన్ని సౌకర్యాలు మరియు యాక్సెస్ కోసం అక్రిడేషన్ అవసరం అవుతుంది. దీని ప్రధాన ఉపయోగాలు ఇలా ఉంటాయి ప్రభుత్వ కార్యాలయాలు సెక్రటేరియట్ అసెంబ్లీ మరియు పార్లమెంట్ సమావేశాలకు అధికారిక ప్రవేశం. ప్రభుత్వ వర్గాల నుండి సమాచారం సేకరించడానికి ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలను కవర్ చేయడానికి అనుమతి. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలు ఉదాహరణకు సీజీహెచ్ స్ కొన్ని ప్రత్యేక సందర్భాలలో రైల్వే టిక్కెట్లలో మరియు బస్సు ప్రయాణాల్లో రాయితీలుఒక వార్తా సంస్థను చట్టబద్ధంగా నడపడానికి ఎంసిఏ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది. ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డంకులు లేకుండా వెళ్లడానికి సంక్షేమ పథకాలు అందుకోవడానికి అక్రిడేషన్ కార్డు ఉపయోగపడుతుంది. అంతేగానీ సమాజాన్ని ప్రశ్నించే మరియు వార్తలు రాసే అర్హతను కేవలం ఒక కార్డు మాత్రమే నిర్ణయించలేదు. జనం పక్షాన నిలబడే ప్రతి వ్యక్తీ జర్నలిస్టే.

## విజయవాడలో అంగన్వాడీలను అక్రమ అరెస్టులకు నిరసనగాకౌతాళం టౌన్ లో రాస్తారోకో దర్న చేశారు.



కౌతాళం మండలం వార్చ్ 03.:అంగన్వాడీలను వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి నెల వేతనాలు పెంచాలని అంగన్వాడి ఉద్యోగులు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తే ప్రభుత్వము అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్యని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య ,అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి రైతు సంఘం నాయకులు ఈరన్న ప్రభుత్వ చేస్తున్న పిరికిపంద చర్యలను వారు ఖండించడం అయినది.అంతకుముందు సిఐటియు ఆఫీసు నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేయడం అయినది. ఈ రాస్తారోకో కు అంగన్వాడి నాయకురాలు విజయలక్ష్మి అధ్యక్షత వహించినారు .ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ 2024 సంవత్సరంలో అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేస్తే, ఆ సందర్భంగా అధికారంలో లేని కూటమ నాయకులు టెంట్లు దగ్గరికి చేరి మీ సమస్యలు పరిష్కరిస్తాం ,మీకు వేతనాలు పెంచుతామని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి, రెండు సంవత్సరంలైతే, ఆ హామీలను అమలుచేయడం లేదు అని విజయవాడలో అలంకార సెంటర్లో అంగన్వాడీలు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే చర్చల పేరుతో ముఖ్యమైన నాయకులను పిలిపించుకొని, టెంట్లను కూల్చివేసి,టెంట్ లో ఉన్న అంగన్వాడి టీచర్లను నిర్ధాక్షణంగా మంచి నిద్రలో ఉన్న తెల్లవారుజామున నాలుగు గంటల టైంలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. చాలా కాలంగా అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వీరి వేతనాలు పెంచాలని వారు అన్నారు. అంగన్వాడి ఉద్యోగులు పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ,, మీరు మాత్రం పౌష్టికాహారం లోపాలకి గురి అవుతున్న ప్రభుత్వం మాత్రం వీరిని పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాచుటీ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. లేని పక్షమున అంగన్వాడీలు ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు దీప్తి, రోజు మేరీ ,కాసిం బి ,విజయలక్ష్మి, చామండి, విజయలక్ష్మి, గంగమ్మ , ఈర మ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి బి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



## మంత్రివాకిటిశ్రీహరిచొరవతో గుర్లపల్లి రోడ్డులో సి.సి డ్రైనేజీ రూ.3.00కోట్లతో అభివృద్ధి పనులు



మక్తల్ మార్చి 03 నియోజకవర్గ ప్రతినిధి: నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 7వ వార్డు గుర్లపల్లి రోడ్డు లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో సుమారు రూ.3.00 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి .గత సంవత్సరం వర్షాకాలంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుండటంతో స్థానిక ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మానస హనుమంతు, 7.వార్డు కౌన్సిలర్ శ్రీవిద్య నీల గౌడ్,ఏ డబ్ల్యూ ఈ .నాగ శివ, వర్క్ ఇన్స్పెక్టర్ సత్యం గౌడ్, మాజీ కోపషన్స్ సభ్యులు శంషుద్దీన్, సీనియరు కాంగ్రెస్ నాయకులు మందుల నరేందర్,కట్ట వెంకటేష్,ఎండి రఫీ,ఎండీ.పాషా,యూనుస్, బాయ్,ఎండి హస్సన్,ఎండీ యాసీన్,అల్తాఫ్,ఇర్ఫాన్, నవీద్ పాషా, జహంగీరు, సునీల్ గౌడ్,గౌరీ శంకర్, కాలనీ వాసులు ఇసాక్ సెట్, ఎండీ బాబా, సింగారెడ్డి,ఇద్రిస్,మైబు, ఇలియాస్,తదితరులు మంత్రి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు!! రాబోయే రోజుల్లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరన్న ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేపడతామని 7 వార్డ్ కౌన్సిలర్ శ్రీవిద్య నీల గౌడ్ తెలిపారు

## అంగరంగ వైభవంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపినమునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్...




సంగారెడ్డి జిల్లా : ప్రతినిది2026 మార్చి 3 మంగళవారంఆందోల్ నియోజవర్గం మునిపల్లి మండలోని. బుసిరెడ్డిపల్లి గ్రామంలో హోలీ పండుగ సంబరాల్లో పాల్గొన్న. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్వారి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు. బుసారెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకోవాడం జరిగింది.హోలీ పండుగ సందర్భంగా బుసారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు మునిపల్లి మండల ప్రజలందరికీ మంతూరి శశికుమార్ వారు హృదయపూర్వక హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బుసారెడ్డిపల్లి గ్రామ ప్రజలు యువకులు పెద్దలు అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. మన గ్రామంతో పాటు మండల ప్రజలందరూ బాగుండాలి అందరి జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలి అని తెలిపారు.

## విశిష్ట హిందీ ప్రతిభారత్న పురస్కార్ పోటీ పరీక్షలలో స్వర్ణ పతకం సాధించిన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాభారతి ఎం సౌజన విద్యార్థికి బహుకరణ...




2026 మార్చి 3మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం పట్నానికి చెందిన. విద్యార్థి ఎం సౌజన్య సబ్ కలెక్టర్ చేతుల మీదుగా స్వర్ణ పథకం బహుకరణ అందించారు. తెలంగాణ హిందీ ప్రచార సభ హిందీ సేవా సదన్ మహా విద్యాలయ ఆధ్వర్యంలో. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన విశిష్ట హిందీ ప్రతిభారత్న పోటీ పరీక్షలలో నారాయణఖేడ్ పట్టణం వాటికన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని మచుకూరి సౌజన్య మండల స్థాయిలో స్వర్ణ పతకం సాధించారు. ఈ మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా భారతి చేతుల మీదుగా స్వర్ణ పతకం అందుకున్న. ఎం సౌజన విద్యార్థి ఈ సందర్భంగా విద్యార్థిని సౌజన్యను హిందీ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. కె.రాంచందర్, వాటికన్ పాఠశాల డైరెక్టర్ యం ప్రశాంత్ ప్రిన్సిపాల్ కె.రమేష్ ఉపాధ్యాయల బృందం అభినందించారు. యం సౌజన్య స్వర్ణ పతకం సాధించడం పట్ల హన్మంతరావు పేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణ పతకం సాధించడం తమ గ్రామానికి ఎంతో గర్వకారణమని అన్నారు.

## ప్రభుత్వ ప్రొద్బలంతో అటవీశాఖ అధికారులు పొడు రైతులను ఇబ్బంది పెడితే తిరుగుబాటు తప్పదు

### బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి





ములుగు-ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పట్టాలున్నా గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో గిరిజన పోడు రైతులు ఎన్నో ఏళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు కందకాలు తీయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, ప్రజాపాలనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములపై ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యం చేపించడం సిగ్గుచేటు అని అన్నారు స్థానిక మంత్రి కి ఇంత జరుగుతుంటే కనపడటం లేదా అని ప్రశ్నించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్.గిరిజన రైతులకు పోడు పట్టాలిచ్చి గిరిజన రైతులకు న్యాయం చేశారని అన్నారు,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను గిరిజనుల నుండి ఫారెస్ట్ అధికారులతో లాక్కోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు, ఆదివాసీలను అటవీశాఖ అధికారులు, ఇబ్బంది గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని మాటలు చెప్పిన మంత్రి సీతక్క గారు, ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని,ఇప్పుడు గిరిజనులు కనపడడం లేదా అని దుయ్యబట్టారు,పోడు రైతులకు అండగా ఉంటామని గిరిజన రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు

## దేవరకద్రలో దేవాలయాల మూసివేత...

దేవరకద్ర మార్చి 03 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి



దేవాలయాలను మూసి వేశారు. చంద్రగ్రహణం సందర్భంగా దేవరకద్ర పట్టణంలోని శివాలయం, వీరప్పయ్య స్వామి దేవాలయం, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, పోచమ్మ దేవాలయం, చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి దేవాలయం మూసివేశారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటలకు సంప్రోక్షణ అనంతరం దేవాలయాలలో పూజలు ప్రారంభం అవుతాయని అర్చకులు తెలిపారు.



## అంగరంగ వైభవంగా చిన్నారులుహోలీ పండుగ

మఠంపల్లి, సూర్యాపేట జిల్లా, మంగళవారం మఠంపల్లి మండలం లో చిన్నారులు, పెద్దలు గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలుజరుపుకోవడం జరిగింది.

## కేరింతల కేల మండలం లో హోలీ సందడి



మెదక్ జిల్లా ప్రతినిధి :చేగుంట మార్చ్ 03,చేగుంట మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో,పట్టణంలో హోలీ పండుగ పర్వదినం సందడి వాతావరణంలో జరిగింది. గ్రామాలలో ముఖ్యంగా చిన్నారులు ఉదయం నుండి రంగు,రంగుల,కలర్లు చల్లుకుంటూ కేరింతలు,కొడుతూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చేగుంట పట్టణ కేంద్రం లో,కాలనీలు, వీధుల్లో ఉదయం నుంచే పిల్లల, పెద్దలు అల్లరి సందడి కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, నీటి తుపాకులతో ఆడిపాడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో, సురక్షితంగా వేడుకలు నిర్వహించారు. మండలం లో ఎటువంటి అపశృతి లేకుండా హోలీ పండుగను చిన్నారులు సంతోషంగా జరుపుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.....



దేవరకద్ర మార్చ్ 03 )దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో రెండు రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో ప్రమాదశత్తు మరణించిన గడ్డమీది నరేష్ కుటుంబానికి మంగళవారం తమవంతు సహాయంగా కుర్వ గేరి సీనియర్ యూత్ ఆధ్వర్యంలో రూ. 33,500 అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం అయినా



చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని యూత్ సభ్యులు తెలిపారు.

### జూనియర్ యూత్ ఆధ్వర్యంలో.....

గడ్డమీది నరేష్ కుటుంబానికి తమవంతుగా కుర్వ గేరి జూనియర్ యూత్ ఆధ్వర్యంలో రూ. 20,200 అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.


## దేవరకద్రలో కామ దహనం...



దేవరకద్ర మార్చ్ 03దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కామ దహనం నిర్వహించారు.పట్టణంలోని పలువురు యువకులు దళితవాడ చౌరస్తాలో కాముని దహనం కోసం ప్రత్యేకంగా కర్రలు పిడకలతో మంటలను రగిలించి అందులో కాముని విగ్రహాన్ని వేసి దహనం చేశారు. మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా దేవరకద్రలో హోలీ పండుగను జరుపుకోలేదు. బుధవారం హోలీ వేడుకలను నిర్వహించడానికి యువకులు, చిన్నారులు పెద్దఎత్తున రంగులు కొనుగోలు చేశారు.

## జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్.

ములుగు:- ప్రతినిధి ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా హోలీ





వేడుకలను జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ తోటి పోలీస్ అధికారులతో కలిసి ఫోక్ సాంగ్స్ కి తీన్మార్ స్టెప్పులు వేశారు రంగులు పూసుకుని స్వీట్స్ పంచుకొని గ్రూప్ సెల్ఫీలతో డాన్స్ చేస్తూ ఘనంగా హోలీ వేడుకలను జరుపుకుని జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్.

## విషాదం ఉరేసుకుని నర్సు ఆత్మహత్య...



సంగారెడ్డి జిల్లా : (ప్రతినిధ్) 2026 మార్చ్ 3 మంగళవారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నర్స్ మేఘావత్ సోను భాయ్ వయసు 20 ఆత్మహత్య చేసుకుంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన సోను భాయ్ మియాపూర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. హాస్టల్‌లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గత ఏడాది కాలంగా ఒక యువకుడితో ప్రేమలో ఉన్న ఆమె. ప్రేమ విఫలమవడంతో సూసైడ్ చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ములుగు జిల్లా ఇంచర్ల రెవెన్యూ గ్రామాల రైతుల ఆవేదన.

### ఎర్రి గట్టమ్మ భూములపై అనిశ్చితి?



ములుగు :-ప్రతినిధి (భారత్ రిపోర్టర్ )ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మాణం పై స్పష్టమైన గడువు ప్రకటించాలనిహామీ ఇచ్చిన 20 గుంటల భూమి వివరాలు వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలి.కంపెనీ నిర్మాణం జరగనట్లయితే తమ భూములను తిరిగి అప్పగించాలనితమ భూములను ఇతరులకు పంచిపెట్టే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించిన. భూమి కోల్పోయిన ఇంచర్ల రైతులు.తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాకు చెందిన ఇంచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ఎర్రి గట్టమ్మ వద్ద ఉన్న సర్వే



నెంబర్లు 19.21.,27.28. 29లో గల 50. ఎకరాల భూమి విషయంలో 42. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుల వివరాల ప్రకారం, గత 25 సంవత్సరాలుగా వారు తీవ్ర కష్టనష్టాలకు గురై, అడవిలా ఉన్న భూమిని చదును చేసి సాగులోకి తీసుకువచ్చారు. పుట్టలు, రాళ్లు, పొదలు తొలగించి, పాములుతేళ్లను ఎదుర్కొంటూ శ్రమించి ఈ భూమిని పంటల కోసం అనువుగా మార్చుకున్నామని వారు తెలిపారు.2004 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలో ములుగు ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ప్రాంగణంలో పట్టాలు పంపిణీ చేసినట్లు రైతులు పేర్కొన్నారు. అప్పటి నుండి ప్రభుత్వ రైతు పథకాలైన రైతు బంధు మరియు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల లబ్ధి పొందుతున్నామని తెలిపారు. బ్యాంకు క్రాప్ లోన్లు కూడా పొందుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై నమ్మకంతో తమ కుటుంబాల ఆడబిడ్డలకు పసుపు కుంకుమల కింద భూమిని రాసి ఇచ్చామని రైతులు తెలిపారు. తాము ఎలాంటి లంచాలు ఇవ్వకుండా చట్టబద్ధంగా భూమి పొందినవారమని, తమతో పాటు పట్టాలు పొందిన ఇతరులు తమ భూములు వదిలి తమ భూములపై కన్నేశారని ఆరోపించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎర్రి గట్టమ్మ వద్ద ఆయిల్ ఫామ్ కంపెనీ నిర్మిస్తామని మంత్రి సీతక్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.అయితే ఇప్పటివరకు బడ్జెట్ విడుదల కాకపోగా భూమి నిర్వాసితులకు 20 గుంటల భూమి మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారని, పంచాయతీ ఎన్నికల ముందు 20 గుంటల 1బి. ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని రైతులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఆ వివరాలు ఆన్లైన్‌లో కొందరికి నమోదు కాకపోగా. 20 గుంటల భూమిలో రోడ్డు. భూమిని చదును చేయడం కరెంటు సౌకర్యం కల్పిస్తామని ఇప్పటివరకు ఎటువంటి పనులు చేయకుండా. ఆయిల్ ఫామ్ కోసం సేకరించిన భూములనుమేడారం నిర్వాసితులకు ప్లాట్లు చేసి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్న భూములు కోల్పోయిన ఇంచర్ల రెవెన్యూ శివారు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీంతో రైతులు నిరాశ వ్యక్తం చేస్తు దీనిపై ఆగ్రహంతో కొందరు రైతులు భూముల్లో ఏర్పాటు చేసిన లేఅవుట్ హద్దురాలను తొలగించిఎంతోకాలంగా భూ నిర్వాసితులు ఎదురుచూస్తున్న ఆయిల్ ఫామ్ కంపెనీ పై స్పష్టత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్కను. కోరుతున్న ఇంచర్ల రెవెన్యూ విలేజ్ లకు సంబంధించిన భూములు కోల్పోయిన రైతులు కోరుతున్నారు.

# అడవి తల్లి ముద్దుబిడ్డ.. అక్షరాల కళా ఖండం

### ఢిల్లీ 'ట్రైబల్ ఆర్ట్ ఫెస్ట్'లో ములుగు జిల్లా కళాకారుడు వేణు మాధవరావు ప్రతిభ







వాజేడు ఫిబ్రవరి 03 తెలంగాణ గిరిజన సంస్కృతికి, విశిష్టమైన కోయ కళా రూపాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'ట్రైబల్ ఆర్ట్ ఫెస్ట్' (గిరిజన కళా ఉత్సవం) లో ములుగు జిల్లా, వాజేడు మండలం, పేరూరు గ్రామానికి చెందిన గిరిజన కళాకారుడు తోర్రెం వేణు మాధవరావు తన అద్భుతమైన చిత్రకళా ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు, తొలుత రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించిన గిరిజన కళా ప్రదర్శనలో వేణు మాధవరావు రూపొందించిన చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. అక్కడ ప్రదర్శించిన ఉత్తమ కళాఖండాల నుంచి ఎంపికై, జాతీయ స్థాయి వేదికైన ఢిల్లీకి తెలంగాణ ప్రతినిధిగా వెళ్లే అవకాశం దక్కించుకున్నారు.

### ట్రైబల్ ఆర్ట్ ఫెస్ట్ అడవి తల్లి బిడ్డల అద్భుత కళా ప్రదర్శన

ఈ ఉత్సవం కేవలం చిత్రాల ప్రదర్శన మాత్రమే కాదు, గిరిజన తెగల శతాబ్దాల నాటి సంస్కృతికి, చరిత్రకు ఒక సజీవ ప్రతిరూపం. ఈ వేదిక ప్రాముఖ్యత మారుమూల అడవుల్లో, గిరిజన గూడాల్లో దాగి ఉన్న అద్భుతమైన కళలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ ఫెస్ట్ ప్రధాన ఉద్దేశం ఈ కళాకారుడు ప్రదర్శిస్తున్న "కోయ ఆర్ట్ ద్వారా తెలంగాణ కోయ తెగ ఆచారాలు, వారి పండుగలు (సమ్మక్క-సారలమ్మ జాతర వంటివి), మరియు వారి అటవీ జీవన విధానం ఢిల్లీ వేదికపై ఆవిష్కృతమవుతోంది.ప్రకృతితో ముడిపడిన కళ గిరిజన కళలు సహజ సిద్ధమైన రంగులతో, ప్రకృతి నుంచి సేకరించిన ముడి పదార్థాలతో తయారవుతాయి. ఈ చిత్రాల్లో రేఖలు, రంగులు ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని బంధాన్ని తెలియజేస్తాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎంపికైన అత్యుత్తమ కళాకారులు మాత్రమే ఇక్కడ తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం పొందుతారు. తెలంగాణ నుండి ములుగు జిల్లా వాసిగా వేణు మాధవరావు ఎంపికవ్వడం అంటే, మన ప్రాంతపు కళా వైభవం జాతీయ స్థాయి గుర్తింపు

### కోయ కళా విశిష్టత

వేణు మాధవరావు తన కుంచెతో 'కోయ ఆర్ట్' శైలిలో గిరిజన జీవన విధానాన్ని, అడవి బిడ్డల ఆచార వ్యవహారాలను, పండుగలను కళ్లకు కట్టినట్లు చిత్రించారు. ఢిల్లీలో జరిగిన ఈ ఉత్సవంలో ఆయన ప్రదర్శించిన చిత్రాలను చూసి జాతీయ స్థాయి కళాకారులు, అధికారులు అభినందించారు. గిరిజన ప్రాంతాల కీర్తిని ఢిల్లీ గడ్డపై చాటడం పట్ల స్థానికులు, గిరిజన సంఘాలు, గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 16వ వార్డు పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు

### స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ..



మక్తల్ మార్చి 03నియోజకవర్గ ప్రతినిధి :మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో ఆజాద్ నగర్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించి, మంగళవారం మున్సిపాలిటీ సిబ్బందితో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే స్థానిక వార్డు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, సిసి రోడ్లు డ్రైనేజీలు, మిషన్ భగీరథ పైప్లైన్ పనులు చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి 16వ వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు శాయ శక్తులా కృషి చేస్తానని అల్కూరి పావని తెలిపారు. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్, మున్సిపల్ సిబ్బంది , స్థానిక నాయకులు కొలిమి హనుమంతు, రంజాన్ రాజా, ఆనంపల్లి రమేష్, కడే చూర్ రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన పంచాయతీ కార్యదర్శులు.



పెళ్లకూరు మండలంలో పంచాయతీ పరిపాలనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారుల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల తీరుతో పన్నులు వసూలు కాకపోయినట్టు సమాచారం. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు మాత్రమే బిల్లులు పెట్టి, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ పనులను ఎండబెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పన్నులు కట్టని వారికి కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని బాధితులు చెబుతున్నారు. విధులు నిర్వర్తించాల్సిన పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రేక్షకులుగా మారారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవడంతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం పర్యవేక్షణలో భారీ స్థాయిలో లోపాలున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో పెళ్లకూరు పంచాయతీ పరిధిలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు కేవలం ఉద్దేశపూర్వకంగా కొంతమంది దగ్గర మాత్రమే పన్నులు వసూలు చేసి మరి కొంతమందికి స్వతహాగా వెసులుబాటు కల్పించినట్లు తెలుస్తుంది. దాని ప్రభావం ప్రస్తుతం గత కొన్ని సంవత్సరాలు రికార్డులు సరిగా నిర్వహించలేదనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ అవగాహన సదస్సు సభ్యత్వ నమోదు స్థానిక ఎన్నికలకు కీలకం : కొట్టె బద్రి

")నందిగామ నియోజకవర్గం నందిగామ పట్టణ పాతబస్టాండ్ పరిధిలోని బాబు జగజీవన్ రాం హాల్ నందు బుధవారం నాడు జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త దుర్గ మల్లేశ్వరి స్వామి వార్ల ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తంబళ్ళపల్లి రమాదేవి అధ్యక్షతన జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జనసేన నాయకులు, నందిగామ పిఎసిఎస్ చైర్మన్ కొట్టె. హరికృష్ణ (బద్రి) పేర్కొన్నారు. జనసేన ఉద్యమి " క్రియాశీలక సభ్యత్వ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త, ప్రభుత్వ విప్ నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరుకానున్నట్లు బద్రి తెలిపారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకి అనుగుణంగా ప్రతి ఒక్క జన సైనికుడు ఉద్యమి సభ్యత్వాన్ని విజవంతం చేయాలనీ పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు చాల కీలకమని బద్రి వెల్లడించారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పార్టీ పటిష్టతకు దోహదపడాలని, బూతు స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సభ్యత నమోదు అత్యంత ముఖ్యమని , దీనివలన ప్రజల వద్దకు పార్టీని మరింత చేరువగా తీసుకెళ్లే అవకాశం గా భావించాలనీ బద్రి తెలియజేశారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసిన ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ రెంటపల్లి శ్యామ్


ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ గా నియమితులైన టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్ మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి తన నియామకంకు అన్ని విధాలుగా సహకరించినందుకు ఎంపీ శివనాథ్(చిన్ని)కు రెంటపల్లి శ్యామ్ ధన్యవాదాలు తెలిపారు. శ్యామ్‌ను ఎంపీ శివనాథ్ అభినందించారు. పదవికి వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు టిడిపి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్(చిన్ని) అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ బోర్డు ఛైర్మన్ , టిఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, టీఎన్‌టియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, విజయవాడ (గొల్లపూడి) మార్కెట్ యార్డు కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ యాదవ్,తూర్పు నియోజకవర్గ టిఎన్‌టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్, టిడిపి ఎస్సి సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు కామా నరసింహారావు, టిఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్‌కుమార్, టిఎన్‌టీయూసీ నాయకులు కామా వెంకట నరసింహారావు, రెంటపల్లి నవీన్, గడ్డాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గా అందరి మనసులను గెలుచుకున్న నేత బాలయోగి

### మాజీమంత్రి దేవినేని ఉమా

లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. గొల్లపూడిలోని పార్టీ

## అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడులు



రియాద్ : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికన్ ఎంబసీపై డ్రోన్ దాడి జరిగింది. ఒక్కసారిగా పెద్ద శబ్ధం రావడంతో అక్కడున్న స్థానికులు భయంతో పరుగులు తీశారు. పశ్చిమాసియా ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఇరానే ఈ దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సౌదీ అరేబియా రక్షణ శాఖ కూడా స్పందించింది. రెండు డ్రోన్లతో దాడులు జరిగినట్లు వెల్లడించింది. అక్కడ మంటలు చెలరేగడంతో కొద్దిపాటి నష్టం జరిగినట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా ... ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందిన విషయం విదితమే. దీంతో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎంబసీలు, వైమానిక స్థావరాలపై దాడులు చేస్తున్నాయి. దీంతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. అయితే ఈ దాడులు ప్రాంతీయ ఘర్షణకు దారితీసే ప్రమాదముందని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. ఉద్రిక్త పరిస్థితులను దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సౌదీ అరేబియా, ఖాజు, ఖతర్, బహ్రెయిన్ రాజులతో పుతిన్ సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, మరో 40 మందికి పైగా సీనియర్ నేతలు చనిపోయారు. మరోవైపు ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు.

## ప్రధాని మౌనం భారత్ ఖ్యాతిని దిగజారుస్తోంది




న్యూఢిల్లీ : అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. "భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం" అని అన్నారు. "భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలి" అని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

## ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వ మౌనంపై సోనియాగాంధీ ఆగ్రహం



న్యూఢిల్లీ : ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యము, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బడ్జెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసపినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

## హార్ముజ్ జలసంధిని మూసివేశాం : ఇరాన్



కైరో : హార్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ సోమవారం ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణలో పేరుమార్పుల చరిత్ర, రాజవంశాల నుంచి -ఆధునిక పరిపాలన వరకు ఒక విశ్లేషణాత్మక కథ




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ భూమి చరిత్ర, సంస్కృతి, పరిపాలనా మార్పుల ప్రతిబింబమే ఇక్కడి పట్టణాలు, గ్రామాల పేర్లు. కాకతీయులు, బహమనీ సుల్తానులు, కుతుబ్‌షాహీలు, నిజాం పాలకులు, బ్రిటీష్ ప్రభావం, స్వాతంత్ర్యానంతర పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, ఈ అన్ని దశలలో అనేక ప్రాంతాల పేర్లు మారాయి. కొన్ని పేర్లు అధికారికంగా మారగా, మరికొన్ని ప్రజల నోట ప్రచారంలో మాత్రమే నిలిచాయి. ఈ నేపథ్యంపై తెలంగాణలోని ప్రముఖ జిల్లాలు, పట్టణాలు, గ్రామాల పాత పేర్లు-ప్రస్తుత పేర్లపై ఒక విశ్లేషణాత్మక కథనం: హైదరాబాద్-భాగ్యనగరం?

హైదరాబాద్ నగరానికి సంబంధించిన "భాగ్యనగరం" కథనం ప్రజలలో ప్రసిద్ధి. కుతుబ్‌షాహీ రాజు మహమ్మద్ కోట్లీ కుతుబ్ షా తన ప్రియురాలు భాగ్యమతి పేరుమీదగా "భాగ్యనగర్" అని పిలిచాడని ఒక వాదన ఉంది. అయితే చారిత్రక ఆధారాలు స్పష్టంగా నిర్ధారించలేక పోయాయి. అధికారికంగా నగరం "హైదరాబాద్" పేరుతోనే అభివృద్ధి చెందింది. ఆదిలాబాద్-ఎద్దులాపురం?

ఆదిలాబాద్ ప్రాంతం పూర్వం "ఎద్దులాపురం"గా పిలిచేవారని ఒక స్థానిక ప్రచారం ఉంది. ఎద్దుల అంగడి ఎక్కువగా ఉండటం వల్ల ఆ పేరు వచ్చిందని చెబుతారు. అయితే అధికారిక ఆధారాల ప్రకారం నిజాం పాలనలో ఆదిల్ షా గౌరవార్థం "ఆదిలాబాద్"గా మారింది. మహబూబ్‌నగర్- పాలమూరు, పూర్వపు పేరు "పాలమూరు". పశు సంపద అధికంగా ఉండటంతో ఆ పేరు వచ్చిందని చెబుతారు. అనంతరం నిజాం పాలకుడు మహబూబ్ అలీ ఖాన్ గౌరవార్థం "మహబూబ్‌నగర్"గా మారింది. నిజామాబాద్ ఇందూరు, నిజామాబాదు పాత పేరు "ఇందూరు". నిజాం కాలంలో పరిపాలనా మార్పులతో "నిజామాబాద్"గా రూపాంతరం చెందింది. కరీంనగర్-ఎలగందల, పూర్వం "ఎలగందల"గా ప్రసిద్ధి. అక్కడి కోట ఆధారంగా ఆ పేరు వచ్చింది. తరువాత కరీంఉద్దీన్ పేరుమీదుగా "కరీంనగర్"గా మారింది. నల్గొండ-నీలగిరి, నల్లగొండ పూర్వం "నీలగిరి"గా పిలిచేవారని చారిత్రక వర్గాలు చెబుతాయి. నీలి పర్వతాల ప్రభావంతో ఆ పేరు వచ్చిందని భావిస్తారు. మహబూబాబాద్- మనుకోట, మహబూబాబాద్ పాత పేరు "మనుకోట". నిజాం కాలంలో మహబూబ్ అలీ ఖాన్ పేరుమీదుగా ప్రస్తుత పేరు ఏర్పడింది. వికారాబాద్- గంగవరం? వికారాబాద్ ప్రాంతం పూర్వం "గంగవరం"గా పిలిచేవారని స్థానిక ప్రచారం. నిజాం వికార్-ఉల్-ఉమ్రా గౌరవార్థం "వికారాబాద్"గా మారింది. ఇతర ముఖ్య మార్పులు, వరంగల్ పూర్వం "ఒరుగల్లు"గా ప్రసిద్ధి. కాకతీయుల రాజధాని. హనుమకొండ పూర్వపు పేరు "అనుమకొండ". సంగారెడ్డి పూర్వం "సంగారెడ్డి పేట". మెదక్ పూర్వం "సిద్ధాపురం"గా పిలిచేవారని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఏర్పడే ముందు ఖమ్మం జిల్లాలో భాగం. భద్రాచలం ఆలయం ఆధారంగా జిల్లా పేరు ఏర్పడింది. పేరుమార్పుల ప్రధాన దశలు, కాకతీయుల కాలం-స్థానిక భౌగోళిక లక్షణాలు, కోటలు, దేవాలయాల ఆధారంగా పేర్లు. కుతుబ్‌షాహీ, నిజాం కాలం- పాలకుల పేర్లు, ఇస్లామిక్ ప్రభావం, పరిపాలనా అవసరాల ప్రకారం మార్పులు. బ్రిటీష్, ఆధునిక పరిపాలన-రైల్వేలు, జిల్లాల పునర్విభజన, పరిపాలనా సౌలభ్యం. ప్రజా లోకగాథలు-అధికారిక రికార్డులలో లేనప్పటికీ ప్రజలలో ప్రాచుర్యం పొందిన పాత పేర్లు. తెలంగాణలో పేర్ల మార్పు కేవలం నామకరణం కాదు; అది ఒక చరిత్రాత్మక ప్రక్రియ. పాలకులు మారినప్పుడు వారి ప్రభావం పేర్లపై ప్రతిఫలించింది. కొన్నిపేర్లు సంస్కృత మూలాలు కలిగి ఉండగా, మరికొన్నివి పర్షియన్, ఉర్దూ ప్రభావంతో ఏర్పడ్డాయి. ప్రజల లోకగాథలు, భౌగోళిక విశేషాలు, దేవాలయాలు, కోటలు-కలిసి ఒక ప్రాంతానికి గుర్తింపును ఇచ్చాయి. మొత్తానికి, తెలంగాణ గ్రామాలు, పట్టణాల పాత పేర్లను అధ్యయనం చేయడం ద్వారా ఆ ప్రాంతపు చరిత్ర, సంస్కృతి, పాలనా వ్యవస్థలపై స్పష్టమైన అవగాహన పొందవచ్చు. పేర్లు మారినా, వాటి వెనుక ఉన్న వారసత్వం మాత్రం మారదు. అదే తెలంగాణ ప్రత్యేకత.

# షాద్‌నగర్ నియోజకవర్గంలోని పల్లెల్లో వెలుగు జిలుగులు

### ఎమ్మెల్యే శంకర్ చొరవతో గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు.

### ఎల్కగూడెం గ్రామంలో వీధి దీపాల ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు.



జిల్లెడు చౌదరి గూడెం, ( లోకల్ గైడ్ ): షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గం ఊహించని స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లేడు చౌదరిగూడ మండలం గూడెం మండలం అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎలుకగూడెం గ్రామంలో సర్పంచ్ చాకలి బందయ్య ఆధ్వర్యంలో నూతనంగా వీధి దీపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న నేతృత్వంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన టెక్నాలజీతో ఐమాక్స్ ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు చేయడంతో గ్రామాల్లో విద్యుత్తు దీపాల కాంతులతో ప్రకాశిస్తున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనటువంటి పెద్ద మొత్తంలో ప్రతి గ్రామంలో వీధి దీపాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎల్కగూడెం గ్రామానికి రెండు మట్టి రోడ్లు, రెండు సీసీ రోడ్లు, ఐమాక్స్ లైట్లు, త్రాగునీటి కోసం బోరు వంటి అనేక అభివృద్ధి పనులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేశారని వివరించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ బందయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే అడగకముందే అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నారని అందుకోసం ఎమ్మెల్యే శంకర్ అన్నకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సలింద్రంపల్లి రాజుకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవిలోకి రాకముందు చూపిన ప్రేమ, తర్వాత కూడా అలాగే కొనసాగుతున్నదని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల లో వీధి దీపాలకు రూ.9 లక్షల మంజూరు చేశారన్నారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే శంకర్ అన్న సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మారం మాజీ సర్పంచ్ లక్ష్మి సుధానర్సింలు, వార్డు సభ్యులు దానిగళ్ల నర్సింలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు , జిల్లేడు సర్పంచ్ మోనికా శశిధర్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎర్ర బలవంత్ రెడ్డి, చెవిరెడ్డి గణపురం సర్పంచ్ భర్త శివ, పీర్జాపురం సర్పంచ్ నర్సింలు, తుంపల్లి నర్సింలు బోయ రామచంద్రయ్య, కాసుల బాధ సర్పంచ్ కుమార్ మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకట రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందమామ చిక్కేదెవరికి?

### మానవసహిత ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్న చైనా అమెరికాకు పోటీగా పరిశోధనలు ఒక్కసారిగా పెరిగిన అంతరిక్ష పరిశోధనల పోటీ

దశాబ్దాల తర్వాత జాబిల్లిపై అమెరికా దృష్టిసారించిన మరుక్షణమే చైనా సైతం తన అంతరిక్ష పరిశోధనలకు చందమామను కేంద్రస్థానంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా రాకెట్లు, వ్యోమనౌకలు, ల్యాండర్‌లతో రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతోంది. 2028కల్లా చంద్రునిపై 'ఆర్టిమిస్ ప్రోగ్రామ్'ద్వారా మానవసహిత ప్రయోగాలను పునరుద్ధరించాలని అమెరికా ప్రణాళికలు రచించింది. ప్రతిరంగంలో అమెరికాతో పోల్చుకుని ఆ దిశగా పావులు కదిపే చైనా ఇప్పుడు శాస్త్ర పరిశోధనలు, అంతరిక్ష వనరులు, దేశ ప్రయోజనాలే పరమావధిగా ముందడుగు వేస్తోంది. దీంతో ఒక్కసారిగా చంద్రుని కేంద్రంగా అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనల పోటీకి తెరలేచింది.

### చైనా ఎలా సంసిద్ధమవుతోంది?

మానవసహిత ప్రయాణాలు సాధ్యమయ్యేలా అత్యంత శక్తివంతమైన లాంగ్ మార్చ్--10 రాకెట్‌ను చైనా అభివృద్ధి చేస్తోంది. దీనికి సంబంధించిన తక్కువ కాలానికి ఇంజిన్‌ను పూర్తి లేదా పాక్షిక సామర్థ్యంతో మండించడం(క్రిటికల్ స్టాటిక్ ఫైర్), ప్రయోగశాలలో రాకెట్ సామర్థ్యాన్ని పరీక్షించడం(లో ఆతి?టట్యూట్ డెమోన్?రస్టేషన్ టెస్ట్)లను విజయవంతంగా పూర్తిచేసింది. వ్యోమగాములను మోసుకెళ్లే పునర్ వినియోగ క్యాపరీ?స్యల్ 'ది మెంగ్‌జోయూ'ను చైనా పరీక్షిస్తోంది. ఈ క్యాప్సూల్‌తో డైనమిక్ ప్రెషర్ విధానంలో వ్యోమగాములు తప్పించుకునే టెస్ట్‌ను విజయవంతంగా పరీక్షించింది. ప్రయోగవేదిక నుంచి వ్యోమనౌక గాల్లోకి లేచేటప్పుడు హఠాత్తుగా అగ్నిప్రమాదం లాంటివి జరిగితే వ్యోమగాములు తప్పించుకునే మ్యాక్స్ క్యూ అబోర్ట్ టెస్ట్‌నూ విజయవంతంగా పరీక్షించింది. చైనా వ్యోమగాములు(టైకోనాట్స్)ను చందమామ ఉపరితలం మీదకు తీసుకెళ్లే తిరిగి కక్ష్యలోకి తీసుకొచ్చే 'ది లాన్యే లూనార్'ల్యాండర్‌నూ చైనా పరీక్షిస్తోంది. లాన్యే అంటే చందమామను హత్తుకోవడం. ఈ పదాన్ని మావో జెడాంగ్ తన కవితలో తొలిసారిగా ఉపయోగించారు. సిమ్యులేషన్ సమయంలో ఈ ల్యాండర్.. ల్యాండింగ్, టేకాఫ్‌లను అత్యంత ఖచ్చితత్వంతో పూర్తిచేసిందని చైనా ఇటీవలే ప్రకటించింది. చందమామపైకి లాంగ్ మార్చ్--10 రాకెట్ పలు మార్లు ప్రయోగాలకు అనువుగా ప్రయోగవేదికలను విస్తరిస్తున్నారు. లాంచ్‌ప్యాడ్లు, ట్రాకింగ్ స్టేషన్లు, అనుబంధ భవనాలను నిర్మిస్తున్నారు. దీంతో హైనాన్‌లోని వెన్‌చాంగ్ స్పేస్‌క్రాఫ్ట్ లాంచ్‌సైట్‌లో నిర్మాణపనులు వేగవంతమయ్యాయి. వ్యోమగా ములతో కూడిన డీప్--స్పేస్ ఆపరేషన్ల కోసం ఇతర కీలక వసతులను అందుబాటులోకి తెస్తున్నారు.



### చందమామ మీదకు వెళ్లేది ఎప్పుడు?

మరో నాలుగేళ్లలో తొలి వ్యోమగాముల బృందాన్ని చందమామ మీద దింపాలని చైనా లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకు సంబంధించిన పనులన్నీ షెడ్యూల్ ప్రకారం చకచకా జరుగుతున్నాయని 'ది చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ'ప్రకటించింది. "ప్రయోగ పరీక్షలు అన్నీ విజయవంతమవుతూ, మౌలికసదుపాయాల కల్పన పూర్తవుతూ లక్ష్యాన్ని చేరువచేస్తున్నాయి. అంతరిక్ష చరిత్రలో సరికొత్త మైలురాయిని త్వరలో చేరుకోబోతున్నాం"అని స్పేస్ ఏజెన్సీ పేర్కొంది.

### ఈ ఏడాది బిజీబిజీ..

2026లో బిజీ షెడ్యూల్‌తో చైనా దూసుకుపోతోంది. సొంతంగా నిర్మించుకున్న అంతరిక్ష కేంద్రం 'తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్'కు రెండు సార్లు వ్యోమగాములను పంపనుంది. సరకులను పంపేందుకు ఒక ప్రయోగం చేయనుంది. ఒక టైకోనాట్‌ను ఒక పూర్తి ఏడాదికాలం అక్కడే ఉంచనుంది. తద్వారా సుదీర్ఘకాలంపాటు అంతరిక్షంలో ఉంటే ఎలాంటి అనారోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావొచ్చు? అనే అంశంపై అధ్యయనంచేయనుంది. కొత్త మాద్యూళ్లను తీసుకెళ్లేందుకు హాంకాంగ్, మకావూ నుంచి ఇద్దరు టైకోనాట్స్‌ను అంతరిక్ష కేంద్రానికి పంపనుంది. పాకిస్తాన్ వంటి అంతర్జాతీయ భాగస్వామ్య దేశాల వ్యోమగాములకు చైనా స్పేస్‌స్టేషన్ స్వాగతం పలకనుంది.

### నాసా మిషన్‌లో వచి?చన మార్పులేంటి?

2027లో దిగువ కక్ష్యలో తొలుత ఒక వ్యోమనౌకను ప్రయోగించనుంది. వాణిజ్య ల్య?యడర్లతో అనుసంధానం కోసం రిహార్సల్ చేయనుంది. ఈ కమర్షియల్ ల్యాండర్లను స్పేస్‌ఎక్స్, బ్లూ ఆరిజిన్ సంస్థలు రూపొందిస్తున్నాయి. మరో రెండు నెలల్లో ఆర్టిమిస్--2 ప్రాజెక్ట్‌ను అమెరికా చేపట్టనుంది. వ్యోమగాములతో బయల్దేరే వ్యోమనౌక చంద్రుని సమీప కక్ష్యలోకి వెళ్లి అక్కడి నుంచి జాబిలి సమాచారాన్ని సేకరిస్తుంది. చంద్రుని స్వల్ప గురుత్వాకర్షణ శక్తినే వడిసెలా వాడుకుని తిరిగి భూమి దిశలో పయనించనుంది. 2027లో ఆర్టిమిస్--3 ఆ తర్వాత 2028లో ఆర్టిమిస్--4ను అమలుచేయనుంది.

### మళ్లీ చందమామపై దృష్టి ఎందుకు సారించారు?

చంద్రుని దక్షిణ ధ్రువంలోని బిలాల్లో ఘనరూప నీరు ఉందని తాజా పరిశోధనలు బలంగా చెబుతున్నాయి. ఈ నీటిని ఉపయోగించుకుని అక్కడ వ్యోమగాముల కోసం స్థిరనివాసాలు ఏర్పాటుచేయాలని అమెరికా భావిస్తోంది. అక్కడి నుంచి అంతరిక్ష ప్రయోగాలు చేయాలని ఆశిస్తోంది. అరుణ గ్రహంపై యాత్రకు జాబిలిని మజిలీగా మార్చుకోవాలని భావిస్తున్నారు. హీలియం--3 అనే అరుదైన ఐసోటోప్ చందమామపై సమృద్ధిగా ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వ్యోమగాములు అక్కడ స్థిరపడ్డాక ఈ ఐసోటోప్‌తో కేంద్రక సంలీన చర్య ద్వారా నిరంతరాయంగా కరెంట్‌ను ఉత్పత్తిచేసి విద్యుత్ అవసరాలను తీర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఒక్క రోజే రూ.7వేల కోట్లు... ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..!






అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత?

ఒక్క రోజే రూ.7వేల కోట్ల వ్యయం..

'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ (ఖూూ) మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. కానీ, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను (భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు) ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి.

ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే) వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.59 కోట్లు) చొప్పున ఖర్చవుతుందట.

ఆయుధాలనూ కోల్పోతూ..

ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ (పొరపాటుగా జరిపిన కాల్పుల్లో)లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. "ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బడ్జెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం. ప్రస్తుతం అమెరికా-ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే" అని అమెరికా మేథో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు క్రిస్టోఫర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆర్థికభారం భారీగానే..

కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.3.1 లక్షల కోట్ల)కు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఏఐ వినియోగంలో భారత్ జోరు




దేశీయంగా కృత్రిమ మేథ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఎంటర్‌ప్రైజ్ విభాగంలో ఏఐ/ఎంఎల్ (మెషిన్ లెర్నిగ్) కార్యకలాపాలకు సంబంధించి అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. క్లౌడ్ సెక్యూరిటీ సేవల దిగ్గజం జీస్కేలర్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ భద్రతాపరమైన సవాళ్లు గణనీయంగా ఉంటున్నాయని రిపోర్ట్ పేర్కొంది. ఏజెంటిక్ ఏఐని ఆయుధంగా ఉపయోగించకోవడం, నవకల్పనలు--భద్రత చర్యల మధ్య అంతరం భారీగా ఉండటం మొదలైనవి ఇందులో ఉన్నాయని వివరించింది. 2025 జనవరి--డిసెంబర్ మధ్య జీస్కేలర్ జీరో ట్రస్ట్ ఎక్ష?ంచంజ్ ప్లాట్‌ఫాంపై నమోదైన లక్ష కోట్ల ఏఐ, మెషిన్ లెరి?నంగ్ లావాదేవీల విశ్లేషణ ఆధారంగా జీస్కేలర్ ఈ రిపోర్టును రూపొందించింది. ఫిబ్రవరి 16--20 మధ్య భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 జరగనున్న నేపథ్యంలో ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఎని?వడియా సీఈవో జెన్సన్ హువాంగ్, ఓపెన్ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఆంథ్రోపిక్ సీఈవో డేరియో, క్వాల్‌కామ్ సీఈవో క్రిస్టియానో ఎమోన్ తదితర దిగ్గజాలు ఈ సదస్సులో పాల్గొనున్నారు.

## నివేదిక ప్రకారం..

దేశీ కంపెనీలు 2025 జూన్--డిసెంబర్ మధ్య కాలంలో ఏకంగా 8,230 కోట్ల ఏఐ/ఎంఎల్ లావాదేవీలు నిర్వహించాయి. ఆసియా--పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో నమోదైన మొత్తం ఏఐ లావాదేవీల్లో ఇది 46.2 శాతం కావడం గమనార్హం. దీనితో ప్రాంతీయంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వం దన్నుగా నిలవడంతో పాటు ఏఐ మౌలిక సదుపాయాలు--నైపుణ్యాల అభివృద్ధిపై ప్రభుత్వ--ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏఐ సామర్థ్యాలున్న సిబ్బంది పెరుగుతుండటం, ఏఐ సేవలను వేగంగా, భారీ స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు వీలు కలి?పంచే క్లౌడ్--ఫస్ట్ విధానాలనేవి గతంతో పోలిస్తే భారత్ చాలా వేగంగా వృద్ధి చెందేందుకు తోడ్పడ్డాయి. దేశీయంగా ఏఐ కార్యకలాపాలకు దన్నుగా నిలుస్తున్న రంగాల్లో టెక్నాలజీ--కమ్యూనికేషన్ (3,130 కోట్ల లావాదేవీలు), తయారీ (1,570 కోట్లు), సర?వసులు (1,260 కోట్లు), ఫైనాన్స్--ఇన్సూరెన్స్ (1,220 కోట్ల లావాదేవీలు) ఉన్నాయి. కంపెనీల పర్యవేక్షణ సామర్థ్యాలకు మించిన వేగంతో ఎంటర్‌ప్రైజ్ ఏఐ వినియోగం పెరుగుతోంది. కానీ చాలా సంస్థల్లో కీలకమైన డేటా ఏ దశలో బహిర్గతమయ్యే అవకాశం ఉందో కనిపెట్టలేని భద్రతపరమైన లోపాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నెలకొంది. ఏఐని దేనికోసం వినియోగిస్తున్నారు, ఏ డేటాను షేర్ చేస్తున్నారనే దానిపై ఓ కన్నేసి ఉంచుతూ, లీకేజీలను కట్టడి చేసేందుకు ఎప్పటికప్పుడు తగు చర్యలను అమలు చేస్తూ ఉండాలి. మార్కెట్ డిమాండ్‌కి తగ్గట్లుగా సురక్షితమైన ఏఐ వైపు మళ్లాలంటే డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం. ప్రతికూల పరిస్థితులను సృష్టించి ఎంటర్‌ప్రైజ్ ఏఐ సిస్టంలను పరీక్షించినప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలోనే వాటి బలహీనతలు బయట పడిపోతుండటమనేది సెక్యూరిటీపరంగా నెల కొన్న రిస్కులను సూచిస్తోంది. స్వతంత్రంగా ప్రణాళికలు వేసుకుని, చర్యలు కూడా తీసుకోగలిగే సామర్థ్యాలున్న ఏజెంటిక్ ఏఐ వినియోగం పెరుగుతోంది. ఈ టెక్నాలజీని ఇప్పటికే ఆయుధంగా మార్చుకుంటున్నారు. సైబర్‌క్రిమినల్స్, నిఘా గ్రూప్‌లు ఏఐని ఉపయోగించుకుని దాడులకు పాల్పడుతున్నాయనడానికి స్పష్టమైన ఆధారాలు తెరపైకి వస్తున్నాయి. ఏఐ ఏజెంట్లు నిఘా, చొరబాటు, విస్తృత దాడుల బాధ్యతలు తీసుకుంటున్నాయి. స్వతంత్రంగా, మెషిన్ వేగంతో, భారీ స్థాయిలో సైబర్ దాడులకు దిగుతున్నాయి. ఏఐ కేవలం ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగపడే సాధనంగానే ఉండటం లేదు, నేరగాళ్లకు ఆయుధంగా కూడా మారుతోంది. డేటా చౌర్యం తీవ్ర ఆందోళనకర అంశంగా మారుతోంది. 2025లో అంతర్జాతీయంగా ఏఐ అప్లికేషన్స్‌లోకి 18,000 టెరాబైట్స్ డేటా వచ్చి చేరింది. ఇది దాదాపు 360 కోట్ల డిజిటల్ ఫొటోలకు సమానం. ఏజెంటిక్ ఏఐ చొరబడిందంటే, సంప్రదాయ రక్షణ పద్ధతులు అడ్డుకోలేవు. నిమిషాల వ్యవధిలో భారీ స్థాయిలో డేటా చౌర్యం జరిగిపోతుంది. ఈ రిస్కులను ఎదుర్కొనాలంటే ఏఐని కట్టడి చేసేందుకు కంపెనీలు ఏఐనే ఆయుధంగా మార్చుకోవాలి. దాడులకు ఉపయోగపడే ఆస్కారమున్న అన్ని మార్గాలను మూసివేసేందుకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ఇంటెలిజెంట్ జీరో ట్రస్ట్ వ్యవస్థను వినియోగించుకోవాలి.

# సేంద్రియ ఆహారంతో.. ఆరోగ్యంపై సానుకూల ప్రభావం




ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించిన సేంద్రియ వ్యవసాయ సంస్థలతో కూడిన నెట్‌వర్క్ ఐఫోమ్-- ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్. జర్మనీలోని బాన్ కేంద్రంగా 1972 నుంచి పనిచేస్తోంది. 700 పైచిలుకు అనుబంధ సంస్థలకు సేంద్రియ సంబంధిత అంశాలపై చోదక శక్తిగా ఉంది. సేంద్రియ వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్ నిపుణులు ఏమంటున్నారంటే..?

## సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలేంటి?

నేల సారాన్ని పెంపొందించడం, పరిశుభ్రమైన నీటిని అందుబాటులోకి తేవటం, జీవవైవిధ్యం కోసం పెట్టుబడి పెట్టడం, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని స్థిరీకరించడం ద్వారా వాతావరణ మార్పును తగ్గించడం.

నెదర్లాండ్స్‌లో డెలాయిట్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం.. రైతులందరినీ 100% సేంద్రియ సాగుకు మళ్లిస్తే పన్ను చెల్లింపుదారులు సంవత్సరానికి 1000 కోట్ల యూరోలు ఆదా చేయవచ్చని లెక్కగట్టింది. మరొక అధ్యయనం ప్రకారం.. వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లిస్తే సరఫరా గొలుసులను ప్రమాదం నుంచి రక్షించవచ్చు. ఆహార భద్రతకు దోహదపడుతుంది.

## సేంద్రియం ప్రపంచాన్ని పోషించలేదనే విషయం నిజమేనా?

రసాయనిక వ్యవసాయంలో ఉత్పాదకత స్తబ్దుగా ఉండటంతో పాటు చాలా సవాళ్లు ఉన్నాయి. పంటల మార్పిడి పాటిస్తూ సేంద్రియ సాగు చేస్తే సాధారణ సాగుకు దీటుగా దిగుబడి వస్తుందని కెన్యాలోని చుకా, కందరాలలో జరిగిన దీర్ఘకాలిక అధ్యయనాలు నిరూపించాయి. బొలీవియాలోని అగ్రోఫారెస్ట్రీ కోకో పొలాల్లోనూ ఇది రుజువైంది.

## సేంద్రియ ఆహారం పర్యావరణానికి మేలేనా?

సేంద్రియ సాగు పద్ధతుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలు శాస్త్రీయ గణాంకాల ద్వారా ధృవీకరించబడ్డాయి. మల్చింగ్ వంటి సేంద్రియ పద్ధతులు భూమిని క్షీణింపజేయకుండా కాపాడుతాయి. మంచి దిగుబడిని ఇస్తాయని తేలింది. ఇంధన వినియోగం తగ్గి, నేల సారం పెరిగి పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుందని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

## సేంద్రియ ఆహారం ఖరీదైనది. అందుబాటులో లేదన్నది నిజమేనా?

అమెరికా వాసుల (జనవరి 2025) అభిప్రాయం ప్రకారం సేంద్రియ ఉత్పత్తులు సాధారణ ఉత్పత్తుల కంటే సగటున 52% ఖరీదైనవి. ఒక ప్రాంతంలో రైతులందరినీ స్థానిక పంటలను, సీజన్‌కు అనువైన పంటలను సేంద్రియంగా పండించటాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది. సరసమైన ధరకే అందించవచ్చు. స్థానికంగా పండించిన పంటలను స్థానికంగానే ప్రాసెసింగ్ చేసి అమ్మితే.. గ్రామీణ మార్కెట్లలో సేంద్రియ ఆహారం మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ దిశగా ప్రయత్నం జరగాలి.

## సేంద్రీయ ఉత్పత్తుల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది?

ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందనటానికి బలమైన ఆధారాలున్నాయి. సేంద్రియ ఆహార ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు, శాస్త్రవేత్తలు ఇద్దరూ గుర్తించారు. యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీ అధ్యయనం ప్రకారం.. సాధారణ ఆపిల్ పండ్ల కంటే సేంద్రియ ఆపిల్‌లు 19% అదనంగా ఆరోగ్యకరమైనవని తేలింది. నేషనల్ పెస్టిసైడ్ అబ్జర్వర్ సమాచారం ప్రకారం సేంద్రియ ఆహారానికి మారటం వల్ల మూత్రంలో గడ్డి మందు గ్లైఫొసేట్ అవశేషాలు గణనీయంగా తగ్గుతాయి.

# బిలియన్ డాలర్లు... భావోద్వేగాల బిజినెస్

పెట్ ఫ్రెండ్‌షిప్

ఒంటరి తనానికి డిజిటల్ స్నేహం

ఏఐ జంతువుల పెంపకంపై పెరుగుతున్న క్రేజ్

కేర్, కనెక్షన్, కంపానియన్‌షిప్ అన్నీ ఒకే యాప్‌లో

లాభాలు అందిస్తున్న ఎమోషనల్ ఎకానమీ

టెక్ స్టార్టప్‌లకు నెక్స్ట్ యూనికార్న్ సెగ్మెంట్

బిజినెస్ డెస్క్: భారత్‌లో ఇప్పుడు కొత్త తరహా డిజిటల్ స్నేహితులు అడుగుపెడుతున్నారు. ఏఐ ఆధారిత వర్చువల్ పెట్స్ (ఏఐ పెట్స్) యువతలో వేగంగా ఆదరణ పొందుతున్నాయి. నగర జీవనంలో పెరుగుతున్న ఒంటరితనం, నిజమైన పెంపుడు జంతువుల బాధ్యతలు తీసుకోలేని పరిస్థితుల్లో ఏఐ పెట్స్ ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. భావోద్వేగంగా స్పందించడం, మాటలతో ఆదుకోవడం వంటి లక్షణాల వల్ల ఇవి యువతను ఆకర్షిస్తున్నాయి. వీటితో యూజర్లు నిజమైన జంతువును పెంచుకుంటున్న అనుభూతి పొందుతారు. వీటితో కూడా రోజువారీ రొటీన్‌ను ఫాలో అవచ్చు. ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, ఆడించడం, నిద్ర షెడ్యూల్ చూసుకోవడం వంటి పనులు చేస్తూ నిజమైన పెంపుడు జంతువును ఆడించినట్లే ఆనందిస్తారు. ఈ పెట్ అప్లికేషన్లలో వినియోగదారులు తమ పెంపుడు జంతువుకు దుస్తులు, ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు. నెలకు సగటున రూ. 30 నుంచి రూ. 60 వరకు ఖర్చు చేస్తూ, ఆ ఏఐ పెట్‌ను సంరక్షించడం, శిక్షణ ఇవ్వడం, భావోద్వేగంగా స్పందించేలా నేరి?పంచడం చేస్తున్నారు.

## పెరుగుతున్న మార్కెట్


వర్చువల్ పెట్స్ మార్కెట్ విలువ ప్రస్తుతం సుమారు 150 మిలియన్ డాలర్లని అంచనా. వెంచర్ క్యాపిటలిస్టులు ఈ రంగం 35--40 శాతం వార్షిక వృద్ధితో బిలియన్ డాలర్లకు చేరుతుందని ఊహిస్తూ అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ యాప్‌లు ప్రధానంగా సబ్‌స్క్రిప్షన్లు,ఇన్--యాప్ కొనుగోళ్లు, పెట్ యాక్సెసరీస్ ద్వారా ఆదాయం పొందుతున్నాయి.

## భవిష్యత్తు ఎలా ఉంటుంది?

వాయిస్ ఆధారిత ఇంటరాక్షన్, మల్టీప్లేయర్ ఫీచర్లు, వివిధ లొకేషన్లలో పెట్స్‌ను కలుసుకునే అవకాశాలతో ఈ రంగం మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ పెట్స్ టెక్నాలజీ నిజమైన మానవ సంబంధాల నుంచి మనుషులను దూరం చేస్తుందని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

## టమాగోచ్చి నుంచి ఏఐ వరకు

వాస్తవానికి డిజిటల్ పెట్స్ కాన్సెప్ట్ కొత్తది కాదు. జపాన్‌లో 1990లలో వచి?చన టమాగోచ్చి వీడియో గేమ్ వర్చువల్ పెట్స్‌కు బాట వేసింది. ఆ తర్వాత 2000లలో టాకింగ్ టామ్, ఫ్రెండ్స్ యాప్స్, విడ్జెట్స్ వంటి అప్లికేషన్లు పాపులర్ అయ్యాయి. ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఈ వర్చువల్ పెట్స్ మరింత అడ్వాన్స్‌డ్‌గా మారాయి. పాకెట్ పెట్, క్రిప్టో కిట్టీస్, జూమీ వంటి యాప్‌లు యూజర్లు తమ ఊహలకు అనుగుణంగా పెంపుడు జంతువులను సృష్టించుకునే అవకాశం ఇస్తున్నాయి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499